ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 20, సెప్టెంబర్ 2024 16 పేజీలు





# మావోయిస్టులకు తరలిస్తున్న బోట్లు పట్టివేత

16వ పేజీలో...

# స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

వివరాలు 2 లో..

ఖమ్మం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కూసుమంచి మండల ఎంపిడివో కార్యాలయం వద్ద మండల సమైఖ్య భవనంలో నిర్వహించిన జీవన జ్యోతి మండల సమాఖ్య 18వ వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, మహిళా సంఘాల యొక్క ప్రాముఖ్యత, మహిళా సంఘాలు పాటించాల్సిన పంచ సూత్రాలు, తదితర అంశాలను వివరంచారు. మహిళా సంఘాలు

- మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వ్యాపారాలను ప్రారంభించాలి
- మండల సమైఖ్య భవనంలో వెంటనే అదనపు టాయిలెట్ నిర్మాణానికి చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందే దిశగా కృషి
- సమైఖ్య భవనంలో జీవనజ్యోతి మండల సమాఖ్య 18వ వార్షిక సమావేశంలో పాల్గొన్న కలెక్టర్

2వ పేజీలో...



# నెరవేరనున్న భద్రాద్రి వాసుల.. కల

2 లో..

## కొత్త గూడెంలో విమానాశ్రయం!



- చొరవ చూపించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిని కలిసిన తుమ్మల
- ఇప్పటికే సర్వే పూర్తి చేసిన ఎయిర్‌పోర్టు అథారిటీ బృందం
- కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇస్తే వెంటనే పనులు ప్రారంభం
- ప్రత్యేక చొరవ చూపిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కొత్తగూడెం, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త: పారిశ్రామికంగా మరింత అబివృద్ధి చెందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలనే ఉద్దేశంతో పాటు సింగరేణి, కేటీపీఎస్, ఐటీసీ సంస్థలకు విదేశీయుల రాకపోకలు సాగుతుండటం... జిల్లా వాసులు కూడా దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఎన్నో ఏళ్లగా సాగుతున్న ఎయిర్‌పోర్టు కల... ఇక నెరవేరనున్నట్లు తెలుస్తోంది... మరుగున పడిన విషయం ఇప్పుడు తాజాగా తెరపైకి వచ్చింది. గతంలో లక్ష్మీదేవిపల్లి మండలంలో 1600 ఎకరాలు భూమి చూపిస్తే అది వైల్డ్‌లైఫ్ పరిధిలో ఉందని చెప్పడంతో అక్కడ సాధ్యం కాదని



# హార్టికల్చర్‌కి కౌంట్‌డౌన్

సత్తుపల్లి-ప్రభాతవార్త రాష్ట్ర హార్టికల్చర్-టిఎస్ ఆయిల్‌ఫెడ్ ల మీద ఇప్పుడు పెద్దభారమే పడింది. సత్తుపల్లి మండలం నారాయణపురం రైతు పుచ్చకాయల సోమిరెడ్డి వేసిన రిట్‌పిటిషన్ దరిమిలా., హైకోర్టు తాజాగా ఇచ్చిన ఆదేశాలు ఆ రెండు శాఖలనూ పరుగులు పెట్టిస్తున్నది. హాఫ్‌టైప్ పామాయిల్ ప్లాంట్ల వల్ల తనకు గరిష్ఠంగా రూ.60లక్షల నష్టంవాటిల్లిందని, సర్కార్ పట్టించుకోవడం లేదని ఆ వ్యాజ్య సారాంశం. కాగా ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, సంబంధిత బాధిత రైతుని కూర్చోబెట్టుకుని ఏకాభిప్రాయ సాధన దిశగా చర్చలు

- కోర్టు ఉత్తర్వులు చేతికందగానే అధికారులకు రెండువారాలే
- ఆఫ్‌టైప్ ప్లాంట్స్ బాధితుడికి సమీపిస్తున్న శుభఘడియలు
- తెలంగాణా ఆయిల్‌ఫెడ్ మీద కూడా బాధ్యత
- రూ.60లక్షల పరిహారమడిగిన రైతు
- సామరస్యంగా పరిష్కరించమన్న హైకోర్టు
- అప్పీల్‌కి వెళితే పబ్లిక్‌సెక్టార్ లక్ష్యమే దెబ్బతింటుంది



2 లో..

# లక్ష్యం మేరకు ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి -

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త: నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రాధాన్యతా రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం జిల్లా ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులతో, జిల్లా స్థాయి అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రాధాన్యతా రంగాలను పరిగణలోకి తీసుకొన జిల్లాలో రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి రుణాలు ఎంతో ముఖ్యమని అన్నారు. రుణాల మంజూరుతో రైతులు



2 లో..

# నెరవేరనున్న భద్రాద్రి వాసుల కల

**(మొదటి పేజీ తరువాయి..)**

విరమించుకున్నారు. తర్వాత మళ్లీ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థలాన్ని చూపిస్తే దానిపై ఎయిర్‌పోర్టు అథారిటీ బృందం సర్వే పూర్తి చేసింది. సాధ్యాసాధ్యాలు, ఎయిర్‌పోర్టు ప్రాముఖ్యత పూర్తి వివరాలను కేంద్రానికి నివేదించినట్లు తెలుస్తోంది. అయితే ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా కానీ కొలిక్కిరాని అంశం ఇప్పుడు తుదిదశకు చేరుకుందని చెప్పక తప్పడం లేదు. పూర్తి ఏజెన్సీ జిల్లా కావడంతో ఎయిర్‌పోర్టు ఇక్కడ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం పారిశ్రామిక రంగంగా మరింత అభివృద్ధి చెందడంతో పాటు ఇన్వెస్టర్ల రాకపోకలు కూడా మరింతగా పెరిగే అవకాశాలు కూడా లేకపోలేదు. దీంతో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు లేకపోలేదు.

ఏ ప్రాంతం అయినా అభివృద్ధి కావాలంటే రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉండాలి. ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి రవాణా వ్యవస్థ సరిగ్గా ఉంటేనే ఆ ప్రాంతంలోని ఉత్పత్తులను ఇతర ప్రాంతాల్లో విక్రయించడానికి వీలుంటుంది. అలానే దూర ప్రాంతాలకు వెళ్లాలంటే గంటల తరబడి ప్రయాణించే బాధ నుంచి ఇక విముక్తి కలగనుంది. రవాణా వ్యవస్థతో పాటు విమాన మార్గం కూడా జిల్లా ప్రజలకు చేరువైతే ఇక హైదరాబాద్, తిరుపతి, చెన్నై ఇలా దూర ప్రాంతాలకు కూడా కేవలం గంట, రెండు గంటల వ్యవధిలోనే వెళ్లి రావొచ్చన్నమాట. సింగరేణి సంస్థకు, కేటీపీఎస్, నవభారత్ సంస్థలతో పాటు ఐటీసీ బీపీఎల్ సంస్థలకు విదేశీయుల రాకపోకలు కూడా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అప్పుడప్పుడు వచ్చే విదేశీలు విమానంలో హైదరాబాద్‌కు వచ్చి అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా ఇక్కడికి రావాలంటే గంటల తరబడి ప్రయాణించి మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ విమానాశ్రయం ఏర్పాటు జరిగితే త్వరితగతిన వారు ఏకంగా ఇక్కడే విమానం దిగి కొద్దిసేపు రెస్ట్ తీసుకొని తమ కంపెనీ వ్యవహారాలు చక్కబెట్టుకొని తిరుగు ప్రయాణమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేసే విమానయాన సంస్థకు మరింత ఆదాయం చేకూరుతుందని పలువురు చెప్తున్నారు. అదే విధంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచం ద్రస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు కూడా దూర ప్రాంతాల నుంచి వచ్చేందుకు ఇష్టపడతారని పలువురు చెప్తున్నారు.

**– కొత్తగూడెంలో విమానాశ్రయం...**

ఇది ఇప్పటి కల కాదు... ఎన్నో ఏళ్ల నుంచి విమానాశ్రయం ఏర్పాటు కోసం జరుగుతున్న ప్రయత్నాలు. గతంలో సర్వే చేసి మర్చిపోయా రనుకున్న విషయం ఇప్పుడు తాజాగా తెరపైకి వచ్చేసింది. పాల్వంచలోని 999 సర్వే నంబర్‌లోని వెయ్యి ఎకరాల భూమిని ఎయిర్‌పోర్టుకు అనుకూలంగా ఉందా లేదా అని పరిశీలించడానికి ఢిల్లీ నుంచి ఎయిర్‌పోర్టు అథారిటీ బృందం పాల్వంచకు చేరుకుంది. గతంలో 2016లో రైట్స్ అనే సంస్థ లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడు చెలక పరిధిలో 1600 ఎకరాల భూమిని సర్వే చేసింది. అయితే ఆ స్థలం వైల్డ్ లైఫ్ పరిధిలో ఉండటంతో ఎయిర్‌పోర్టు అథారిటీ ఆ భూమిని రద్దు చేసింది. విమానాశ్రయం కోసం మరో స్థలం కేటాయించాలని చెప్పడంతో పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పేట చెరువు, గుడిపాడు, బంగారుజాల గ్రామాల మధ్యలో ఉన్న వెయ్యి ఎకరాల స్థలాన్ని కేటాయించారు. దీంతో అధికారులు సర్వే ముమ్మరం చేశారు. ఈ బృందం పర్యటన అనంతరం విమానాశ్రయం ఏర్పాటుకు అనుకూలంగా ఉందా లేదా అనే విషయంపై కేంద్రానికి నివేదిక ఇవ్వనుంది.

విమానాల కోసం రన్‌వే, ల్యాండింగ్, టేకాఫ్‌కు అనుకూలంగా ఉందా లేదా అనే విషయాలపై క్షుణ్ణంగా పరిశీలన చేసిన తర్వాత పూర్తి నివేదికను కేంద్రానికి సమర్పించనున్నట్లు సర్వే బృందం అధికారులు తెలిపారు.

**– కేంద్రం గ్రీన్ స్నిగల్ ఇస్తే వెంటనే పనులు ప్రారంభం**

విమానాశ్రయం ఏర్పాటు విషయం చివరి దశకు చేరుకుంది. ఇప్పటి వరకు సర్వేలు పూర్తి చేసిన ఎయిర్‌పోర్టు అథారిటీ సంస్థ బృందం తమ నివేదికను కేంద్రానికి సమర్పించినట్లు తెలుస్తోంది. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభిం చడానికి అంతా సిద్ధంగా ఉంది. ఎయిర్‌పోర్టుకు కావాల్సిన స్థలం కూడా అందుబాటులో ఉంది. ప్రస్తుతం పాల్వంచలో సర్వే నంబర్ 999లో ఉన్న స్థలం ఎలాంటి వివాదాస్పదం కాని స్థలం. అన్ని వైపులా అనుకూలంగా ఉన్న స్థలం. ఇక్కడ ఎయిర్ పోర్టును ఏర్పాటు చేస్తే బంగారుజాల, గుడిపాడు, పేట చెరువు గిరిజన గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశాలు కూడా లేకపోలేదు. కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రాంమోహన్ నాయుడు దీనిపై స్పందించి త్వరితగతిన పనులను ప్రారంభిం చేందుకు ఆమోదిస్తే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జిల్లా వాసుల చిరకాల స్వప్నం నెరవేరినట్లవుతుంది.

**– చొరవ చూపించాలని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రిని కలిసిన తుమ్మల**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రాంమోహన్ నాయుడను ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. కాగా కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే. నాటి ప్రభుత్వం టెక్నో ఎకానమిక్ ఫీజ్‌బిలిటీ రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. గతంలోనే జిల్లాలో నిర్మిం చతలపెట్టిన విమానాశ్రయం భూములకు సంబంధించి సైట్ క్లియరెన్స్ ఇవ్వాలని ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నివేదికలో ప్రభుత్వాన్ని కోరారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సైతం సానుకూల నివేదిక ఇవ్వడంతో జిల్లా ప్రజల చిరకాల కోరికగా ఉన్న విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియకు నాడే బీజం పడింది.

# హార్టికల్చర్‌కి కౌంట్‌డౌన్ మొదలు

**(మొదటి పేజీ తరువాయి..)**

జరపాలని న్యాయస్థానం సూచించింది. ఈ సూచన ఉద్యానవన శాఖనుద్దేశించి ప్రత్యేకంగా చేయడంతో వారిపై బాధ్యత మరింత పెరిగింది. కోర్టు ఆర్డర్ ఆయా శాఖలకు అందిన తేదీనుంచీ "రెండు వారాల్లో" రైతుని ఆదుకోవాల్సిందేనని అందులో పేర్కొనడంతో.,తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ పామాయిల్ గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య లు గురువారం హైద్రాబాద్‌లోని హార్టికల్చర్ కమీషనర్, ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ లను కలిసి ఈ కోర్టు ఆర్డర్ ప్రతిని వారికిచ్చి, రశీదు తీసుకున్నారు. దీంతో వారికి రెండు వారాల గడువు మొదలైపోయింది. న్యాయస్థానం చెప్పినట్లుగా ఆదేశం అందింది కాబట్టి ఆ రెండువారాల్లోనే రైతు సమస్యకు పరిష్కారం చూపించాలి. ఇది ప్రొసీజర్. కాకపోతే ఆ ఆర్డర్‌లో చెప్పింది చెప్పినట్లు క్షణాల్లో జరిగిపోవాలన్నా ఒక్కోసారి సాధ్యం కాకపోవచ్చు. మరింత గడువు కావాలని హార్టికల్చర్–ఆయిల్‌ఫెడ్‌లు సంయుక్తంగా హైకోర్టుని కోరవచ్చు, వారు ఆమోదించవచ్చు కూడా. సరే అలా జరిగినా మరో రెండు వారాలో మూడు వారాలో వెసులుబాటు చిక్కవచ్చు. చివరికి సోమిరెడ్డితో చర్చలు జరపాల్సిందే.,ఆయన కష్టానికి పరిష్కారం చూపాల్సిందే. ఇందులో మరో వాదనకు తావులేదు. ఎటొచ్చీ సమస్య ఎప్పుడు వస్తుందంటే.,సింగిల్ బెంచ్ ఆర్డర్‌ని డివిజన్ బెంచ్‌కి అప్పీల్ చేస్తేనే. అంటే ఈ ఎపిసోడ్‌లో అలా జరుగుతుందని అనడంలేదు. ఒకవేళ జరిగితే.."ఇఫ్‌అండ్‌బట్స్" కోణంలో మాత్రమే ఓ విశ్లేషణ. పైన పేర్కొన్న రెండు విభాగాల వ్యూహాలేంటనేది మనం చెప్పజాలం. అది వారికి సంబంధించిన వ్యవస్థాగత అంశం. కాకపోతే ఏదేని పరిస్థితుల్లో పై కోర్టుకి వెళతారా అంటే వెళతారనీ చెప్పలేం..వెళ్ళకూడదనీ ఏమీ ఉండదు. ఐతే ఇక్కడ నైతికత అనేది కూడా తెరమీదకు వస్తుంది. టిఎస్ ఆయిల్‌ఫెడ్ అనేది ప్రభుత్వరంగ సంస్థ. కార్పొరేట్ గుత్తాధిపత్యంలో ఉన్నది కాదు. అంటే దీనర్థం ఏమిటీ.,కేవలం సగటు రైతు ప్రయోజనాలకోసం పనిచేయాలనేదే మౌలిక సూత్రం. కోర్టు చెప్పిందీ అదే. అందువల్ల దీనికి విరుద్ధంగా పబ్లిక్‌సెక్టార్ ఒక రైతుకి నష్టంచేసే పనిచేయదనేదే అందరూ భావిస్తున్నది. మరేం జరుగుతుందో..రెండు వారాల గడువులో అప్పుడే ఒకరోజు ఐపోయింది. హార్టికల్చర్ కి కౌంట్‌డౌన్ స్టార్టయింది.



# లక్ష్యం మేరకు ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి

ఆధునిక వ్యవసాయ పరికరాలు కొనుగోలు, వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అంతర్జాల సేవలు అందుబాటులో లేని కారణంగా ప్రజలు పౌర సేవలతో పాటు మారుమూల గ్రామాల్లో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ఆటంకం కలుగుతుందని, బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్ సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించేందుకు కార్యాచరణ చేయాలన్నారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకంలో బ్యాంకులు, ఖాతాలు ప్రారంభించడానికి అన్ని బ్యాంకులకు లక్ష్యాలు కేఆయించాలని ఎల్‌డీఎంకు సూచించారు. ఐటీడీఏ ద్వారా పెండింగ్‌లో ఉన్న యూనిట్లపై మంజూరుకు చర్యలు చేపట్టడంతో పాటు నివేదికలు అందజేయాలని చెప్పారు. మత్స్యకారులకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయించాలని, జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో గిరిజన రైతులు బ్యాంకు రుణం ద్వారా మూడు కోట్ల వ్యయంతో కోల్డ్ స్టోరేజీ స్థాపించుకున్నారని, దానిని మార్గదర్శకంగా తీసుకొని జిల్లాలోని రైతులు బ్యాంకు రుణాల సహాయంతో కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని 23 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స ద్వారా హైదరాబాద్ నుంచి ప్రతీ మంగళవారం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు ఇస్తున్నారని, ఆ సందర్భంలో అన్ని బ్యాంకులు రుణమేళాలు, రెన్యువల్స్ నిర్వహించాలని, రైతులకు నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో రైతులు వ్యవసాయానికి ఈ ఆధునిక కాలంలో కూడా ఎద్దులను వాడుతున్నారని,. వాటి ఖరీదులో మినీ ట్రాక్టర్లు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఏవో బాబురావు, పశుసంవర్థక శాఖ అధికారి పురందరేశ్వర్, ఎస్సీ ఈడీ కార్పోరేషన్ సంజీవరావు, ఆర్‌బీఐ నుంచి పృధ్వీ, చీఫ్ మేనేజర్ లోన్స్ శ్రీనివాస్, ఏపీజీవీబీ ఆర్ఎం ఉదయ్, ఐటీడీఏ ఎస్‌వో వీవీఎన్ భాస్కర్‌రావు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

బ్యాంకుల ద్వారా అందే రుణాలతో వ్యాపారాలు చేసి లాభాలు పొందాలని, దీని వల్ల మహిళలు ఆర్థికంగా స్వాలంభన సాధిస్తారని అన్నారు. మార్కెట్‌లో ప్రస్తుతం డిమాండ్ ఉండి పెట్టుబడి పెడితే,నడిచే, మంచి లాభాలు వచ్చే వ్యాపారాలను మహిళా సంఘాలు ఎన్నుకోవాలని లాభదాయక వ్యాపారాలపై చర్చించుకునేందుకు మహిళా సంఘాలు రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించుకోవాలని అన్నారు. మనం ప్రారంభించే వ్యాపార యూనిట్ మ దగ్గర లాభాలతో నడుస్తుందో లేదో ముందస్తుగా పరిశీలించుకోవాలని అలాగే అందుబాటులో ఉన్న వనరులకు కొంత తోడ్పాటు అందిస్తే వచ్చే లాభాలను సైతం పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వ్యాపారాలు ప్రారంభించే సమయంలో అందులో గల అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన పెంచుకునే ప్రయత్నం చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలుగా మనల్ని నలుగురు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సమాజం అభివృద్ధికి సైతం మహిళా సంఘాలు దోహదపడాలన, ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే అడ్డుకోవాలన, గంజాయి, డ్రగ్స్ వినియోగంపై సమాచారం అందితే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. రాబోయే మండల సమాఖ్య సమావేశంలో వైద్య అధికారులు, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు వస్తారని అవసరమైన సమాచారం, సందేహాలు అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శపాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలలో చేసిన అభివృద్ధ పనులకు సంబంధించి 60శాతానక పైగా బిల్లులు చెల్లించామని, మరో 15 రోజుల్లో పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మండల సమైఖ్య భవనంలో అదనపు టాయిలెట్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు రూపొందించి పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఏపిఎంను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరిగ్గా హాజరుకాకపోతే మహిళా సంఘాల సభ్యులు వెంటనే ఎంఈఓలకు సమాచారం అందజేయాలన కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా తరగతి గదిలో బోధించే విధానాన్ని మార్పు వచ్చేలా కృషి చేస్తున్నామని, ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ప్రైవేట్ కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని మంచి నైపుణ్యం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నారని, ప్రస్తుతం ఉన్న లోపాలను సైతం సవరించే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదవించాలని కలెక్టర్ కోరారు. అంతకు ముందు కలెక్టర్,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద కూసుమంచి మండల జుజ్జులరావుపేట గ్రామంలో బిఎన్ఆర్ నాటుకోళ్ల ఫామ్, గట్టు సింగారంలో మిల్క్ డెయిరీలకు ప్రారంభోత్సవం చేశారు. యూనిట్ ప్రారంభానికి కారణం, అనుభవం, యూనిట్‌లో ఖర్చు,శ్రమ, ఎంత ఆదాయం వస్తున్నది, మార్కెటింగ్ తదితర విషయాలన్నీ అడిగి తెలుసుకున్నారు. జుజ్జుల్‌రావుపేటలోని నాటుకోళ్ల ఫారం ప్రొప్రయిటర్ రాణి, నాటుకోళ్ల ఫారంతో పాటు డెయిరీ రొయ్యల చెరువు, ఆర్గానిక్ పద్దతిలో వరిసాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటుకోడి పిల్లలు ఎక్కడి నుండి తెస్తున్నది, వ్యాది నియంత్రణ కోసం చర్యలు, దాణా, అగుతున్న మొత్తం ఖర్చు, మార్కెటింగ్ ఎక్కడ చేస్తున్నది ఎంత మేర ఆదాయం పొందుతున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటుకోళ్ల పెంపకం, రొయ్యల చెరువు, డెయిరీ యూనిట్లు, ఆర్గానిక్ వరి వ్యవసాయం ఒక దానికి ఒకటి సంబంధం ఉన్న యూనిట్లు చేపట్డంపై కలెక్టర్ అభినందించారు. జిల్లాలో 10మంది ఆసక్తి గల ఖచ్చితంగా యూనిట్లు నెలకొల్పే వారిని గుర్తించి అవగాహన, స్ఫూర్తికోసం రాణి వద్దకు పంపే ప్రణాళిక చేయాలని డిఆర్డీవోని కలెక్టర్ ఆదేశించారు. యూనిట్ల ఇన్సూరెన్స్ ప్రక్రియకు చర్యలు తీసుకోవాలని, ప్రకృతి విపత్తులు, ప్రమాదాల వల్ల నష్టం కలిగితే ఇన్సూరెన్స్‌తో ఊరట లభిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్‌రెడ్డి, తహశీల్దార్ సురేష్, అధికారులు డిఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సమ్మయ్య కుటుంబానికి ఐజెయు నేతల పరామర్శా

## సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**ఖమ్మం,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



గుండెపోటుతో ఇటీవల మృతిచెందిన వార్త స్టాఫ్ రిపోర్టర్ అబ్బుగోని సమయ్య కుటుంబ సభ్యులను టియుడబ్ల్యూజే(ఐజేయు) నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాంనారాయణ మాట్లాడుతూ పాత్రికేయుడుగా సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని అన్నారు. మొదటి నుంచి ఒకే సంస్థలో పనిచేస్తూ ఆ సంస్థ అభిమానాన్ని చూరగొన్నారని ఆయన ప్రశంసించారు. ఖమ్మం ముస్తఫానగర్‌లోని సమ్మయ్య ఇంట్లో కుటుంబ సభ్యులను కలిసి యూనియన్ తరపున రూ.13500 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కోశాధికారి జనతా శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, టియుడబ్ల్యూజే ఐజేయు నగర కమిటి కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, నాయకులు జనార్ధనాచారి, ఏలూరు వేణుగోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం కలుగుతుంది: ఛైర్మెన్

## -ఇల్లెందులో మూడు మండలాల స్థాయి జోనల్ క్రీడలు ప్రారంభం





ఇల్లెందు, ప్రభాతవార్త:

క్రీడలతోనే మానసిక, శారీరక దృఢత్వం కలుగుతుందని పాఠశాల విద్యాస్థాయిలో ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం ఇల్లెందు పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల పాఠశాలల స్థాయి జోనల్ క్రీడాపోటీలను ఛైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసిక్తిని పెంచుకుని ఇండోర్, అవుట్‌డోర్ క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. జోనల్ స్థాయిలో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చాలని అన్నారు. ప్రభుత్వం క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తుందని క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులతో పాటు జాతీయ స్థాయిలో రాణించేందుకు శిక్షణ తరగతులను, శిక్షణ శిభిరాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని ఈ అవకాశాన్ని ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్, ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఎంఈవో కష్ణయ్య, హెచ్ఎంలు, పీడీలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు హరివిల్లు అపార్ట్‌మెంట్ కమిటీ కిట్లు పంపిణీ

### - వాహనాన్ని ప్రారంభించిన జిల్లా డిఎఫ్‌వో విక్రమ్‌సిద్దార్ద్ సింగ్



క్రైం ఖమ్మం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :

మున్నేరు వరద ముంపుకు గురై నిరాశ్రయులైన పేద ప్రజలకు గురువారం వరద బాధితులకు హరివిల్లు అపార్ట్‌మెంట్ కమిటీ కిట్లు పంపిణీ వాహనాన్ని జిల్లా డిఎఫ్‌వో విక్రమ్‌సిద్దార్ద్ సింగ్ ప్రారంభించారు. నగరంలోని 16వ డివిజన్‌లో డిఎఫ్‌వో ఆధ్వర్యంలో స్వచ్చదంగా



బాధితులకు నిత్యవసర వస్తువులు దుస్తులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకోసం ఈ అపార్ట్‌మెంట్ వారి సహకారంతో ఇంటింటికి వెళ్లి బాధితుల్ని ఆదుకోవడం వరదల్లో చిక్కుకున్న వారికి చేయూతనివ్వడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు హరివిల్లు అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు కృష్ణమూర్తి, గోపీనాథ్, కోశాధికారి బొంతు మాధవరావు, నిర్వాహకులు జక్కంపుడి సుధాకర్, మొగలపు వెంకట సూర్యనారాయణ, అన్నమనేని వెంకటేశ్వర్లు, కేతీనేని కిరణ్‌కుమార్, ఎవి.సాగర్‌రెడ్డి, యల్.వెంకట్రామిరెడ్డి, దేవరపు రామకృష్ణ, చావా వినోద్‌కుమార్, చెరుకూరి శ్రీనివాసరావు, దామా నారాయణరావు, కె.వెంకటేశ్వరరావు, పి.హరి, కృష్ణారెడ్డి, బి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక తహసీల్దార్‌గా సిహెచ్.నరేష్

పినపాక, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండల తహసీల్దార్‌గా సిహెచ్.నరేష్ బదిలీపై రానున్నారు. గతంలో ఆయన దమ్మపేట మండలంలో విధులు నిర్వహించారు. ప్రస్తుత తహసీల్దార్ తోట సూర్యనారాయణ గుండాల మండలం వెళ్లనున్నారు.

## నూతన తహసిల్దార్‌గా మేకల ఇమ్మానియేల్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



జిల్లా వ్యాప్తంగా పలు మండలాల తహసిల్దార్‌లను జిలాన లకలెక్టర్ జితేష్ వీ.పాటిల్ గురువారం బదిలీ చేశారు. ఈ బదిలీలలో భాగంగా మండలంలో ఇప్పటి వరకు విధులను నిర్వహిస్తున్న ఎండీ ముజాహిద్ టేకులపల్లికి బదిలీ కాగా మేకల ఇమ్మానియేల్ గుండాల నుంచి బదిలీపై బూర్గంపహాడ్‌కు రానున్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అంకత





దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,19,ప్రభాతవార్త

;దమ్మపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అంకత ఉమామహేశ్వరావు,కమిటి సభ్యులతో కలిసి ప్రమాణస్వికారం చేశారు.గురువారం దమ్మపేట మల్లారం రైతు వేదికలో దమ్మపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంకత ఉమామహేశ్వరావు,కార్యదర్శి,రాసూరి వేణుగోపాలరావు,కోశాధికారి పసుమర్తి ముక్తేశ్వరవు కమిటి సభ్యులచే ముఖ్యఅతిధి ఇండక్షన్ ఆఫీసర్ కాపా మురళి కృష్ణ ప్రమాణాస్వికారం చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతందని దమ్మపేట లయన్స్ క్లబ్ మంచి సేవా కార్యక్రమాలు నిర్వహంచాలని కొరారు.తదుపరి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న ఎంఇఓ లక్ష్మి,పి.జగపతి రావు,ఎస్.కె.మస్తాన్ అలీ,ఎల్.శ్రీనివాసరావు,వి.వెంకటేశ్వరావు,కె.రామనాధం,టి.నాగచారి లతో పాటు అంతర్జతీయ జోతిష్యవిభాగంలో గౌరవ డాక్టరేట్ మరియు నంది అవార్డు అందుకున్న కామవరపు విజయ మారుతీ శర్మ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ దారా యుగంధర్,మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు,దారా మల్లిఖార్జునరావు, కక్కిరాల రమేష్,చినశెట్టి యుగంధర్,సత్యనారయణ,సత్తుపల్లి లయన్స్ క్లబ్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండల పరిధిలోని దుమ్ముగూడెం క్రాస్ రోడ్డుకు సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగువాయిబాడువా గ్రామానికి చెందిన పర్శిక దీపక్ (15) అనే యువకుడు మృతిచెందాడు. ఇందుకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి ... మృతుడు దీపక్ లక్ష్మీనగరం వైపు నుంచి తన స్వగ్రామం మంగువాయిబాడువాకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా .. చర్ల నుంచి భద్రాచలం వైపు ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు సమీపంలో ఢీ కొట్టింది. దీపక్‌కు తీవ్రగాయాలు అవ్వగా సమీప దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించారు. పీహెచ్‌సీలో ప్రాథమిక చికిత్స అనంతరం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో దీపక్ మృతిచెందాడు. దీంతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

-ప్రమాదం చోటుచేసుకున్న ఆర్టీసీ బస్సులోనే తల్లిదండ్రులు ఉండడం గమనార్హం

ఇదిలా ఉండగా మృతుడు తండ్రి గోపాల్‌రావుకు అనారోగ్యంగా ఉండడంతో తండ్రి గోపాల్‌రావును తల్లి సావిత్రిలను భద్రాచలం వెళ్ళుటకు బైరాగులపాడు గ్రామసమీపంలో ఉంచి దీపక్ లక్ష్మీనగరం గ్రామానికి వెళ్ళాడు. లక్ష్మీనగరం గ్రామంలో పనులు చూసుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం చోటుచేసుకున్న బస్సులోనే వారి తల్లిదండ్రులు భద్రాచలం వెళ్ళుటకు ఆ బస్సులోనే ప్రయాణించడం గమనార్హం. తమ కళ్లముందు లక్ష్మీనగరం వెళ్ళిన తన కొడుకు తాము ప్రయాణించే బస్సు తగిలి ప్రాణాలు కోల్పోవడం ఆ తల్లిదండ్రుల బాధ వర్ణణాతీతం. తల్లిదండ్రులకు దీపక్‌తో పాటు ఒక కుమార్తె ఉంది.

## నేరాలు-దారుణాలు

## పీడీఎస్‌యూ 50ఏళ్ల ఉద్యమ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం



గుండాల, ప్రభాతవార్త:

పీడీఎస్‌యూ 50 ఏళ్ల ఉద్యమ పోరాట స్ఫూర్తితో శాస్త్రీయ, సాంకేతిక విద్యా సాధనకై, నవసమాజ నిర్మాణానికై విద్యార్థి లోకం పోరాడాలని పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర కోశాధికారి మందా సురేశ్, మాజీ సర్పంచ్ శాంతయ్య అన్నారు. గురువారం స్థానిక గుండాల మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన 50 వసంతాల సభలో వారు పాల్గొని మాట్లాడారు. నక్సల్బరీ, శ్రీకాకులం, గోదావరిలోయ పోరాటాల స్ఫూర్తితో కత్తుల వెంతనపై పెత్తుటి కవాతు చేసి పిడీయస్‌యూ 50 ఏళ్ల ప్రస్తానంలో విద్యార్థి రత్నాలు జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి, చేరాలు, రమణయ్య తమ వెచ్చటి నెత్తురు ధార పోశారని అన్నారు. విద్యార్థి అమర వీరుల స్ఫూర్తితో ఉద్యమాన్ని సమీక్షించుకుంటూ భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాల వెలుగులో శాస్త్రీయ, విద్యాసాధన లక్ష్యంగా పోరాటాలు కొనసాగిస్తూ బీద, బిక్కి, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా పీడీఎస్‌యూ పోరాడుతుందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న పీడీఎస్‌యూ 50 వసంతాల సభకు విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బానోత్ నరేందర్, సఫియా, అఖిల, అర్ష్య, శ్రీరామకృష్ణ, రాజేశ్, హెమంత్ పాల్గొన్నారు.

## గోవిందు రోషమ్మ మృతిపట్ల సంతాపం

తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనుకు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి గోవిందు రోషమ్మ (80) గురువారం సాయంత్రం మృతిచెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. గ్రామంలో ఎంతో సౌమ్యంగా ఉండే రోషమ్మ మరణంతో అన్నారుగూడెంలో విషాదం నెలకొంది. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు రోషమ్మ పార్ధీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వినియోగదారుల అభిమానాన్ని చూరగొంటున్నాం

క్రైం ఖమ్మం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :



వ్యాపార రంగంలో వినియోగదారుల అభిమానాన్ని చూరగొంటున్నామని వివిసి గ్రూపు సంస్థల అధినేత మేనేజింగ్ డైరెక్టర్ వంకాయలపాలి రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం ఖమ్మం మార్కెట్‌లోకి కమర్షియల్ వాహన విభాగంలో పోటీదారులకు గట్టి సవాల్ విసురుతూ కొత్తగా వీరో (యల్‌సివి) వాహనాన్ని అదీకృత డీలర్ ద్వారా విడుదల చేశారు. బహిరంగ మార్కెట్‌లో రోజురోజుకు పెరుగుతున్న ఇలాంటి నూతన వాహన శ్రేణి వేలాదిమంది వినియోగదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. ఖమ్మంలో క్విక్ సర్వీస్‌ను స్టార్ట్ చేశామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోడ్ సామర్థ్యం అడుగుల పొడవు, వెడల్పుతో యజమానులకు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిసి మోటర్స్ ఉద్యోగులు , కమర్షియల్ డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.




## మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పట్టణ ఎస్సై విజయలక్ష్మి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



మహిళల కోసం ఏర్పడ్డ చట్టాలను అధ్యయనం చేసి సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ఎస్సై విజయలక్ష్మి కోరారు. ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడవ మహాసభ సందర్భంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ప్రదర్శన ర్యాలీని ఎస్సై విజయలక్ష్మి ప్రారంభించగా ర్యాలీ అగ్రభాగాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళతో పాటు జిల్లా ప్రధాన నాయకత్వం నిలిచిన ఈ ర్యాలీని ప్రారంభించిన సందర్భంగా ఎస్సై విజయలక్ష్మి మాట్లాడుతూ .. మహిళలందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం నినదించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం సమాజంలో మహిళలు అన్నిట్లో సమానంగా నిలుస్తున్నారని, అదే ఈ దేశ అభివృద్ధికి మూలమని అభిప్రాయపడ్డారు. మహిళల రక్షణ కోసం పోలీసు శాఖలో అనేక విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని, షీ టీమ్‌లతో పాటు సఖి సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల రక్షణ కోసం 24 గంటల పాటు పోలీసు శాఖ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. మహిళల సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రేలా నృత్యంతో పాటు కోలాటాలు నిర్వహిస్తూ హక్కుల కోసం నినదిస్తూ పట్టణంలో పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సభను నిర్వహించారు.

## సాయిబాబా మందిరంలో అన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో గల శ్రీసాయిబాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబా వారికి అభిషేకం జరిపారు. అనంతరం స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. అష్టోత్తర శతనామార్చన జరిపారు. నాదెళ్ళ భాస్కర్‌రావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి సుభద్ర కుమారుడు నవీన్‌చౌదరి, కుమార్తె సాయినిఖిత రూ.41,427లు విరాళాన్ని ఆలయ కోశాధికారి కుంచాల రమేష్‌కు అందజేశారు. వీరితో పాటు ఆలయ సభ్యులు మందరపు నాగరాజు పాల్గొన్నారు. విరాళం అందించిన దాతలకు బాబా వారి మెమెంటో, పుణ్యవస్త్రంతో సత్కరించారు. మధ్యాహ్నం అన్నదానంలో 1000 మంది బాబా వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి గురువారం హైద్రాబాద్‌లోని (ఉప్పల్) హేమనగర్‌కు చెందిన గుమ్ములూరి రమణమూర్తి రూ.50వేల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. ఇన్స్‌పెక్టర్ వెంట ప్రధాన అర్చకుడు అమరవాది గోపాలకృష్ణమాచార్యులు, ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ రవీంద్రనాధ్‌లు ఉన్నారు.

## సారపాక పంచాయతీకు కూడా ఎన్నికలు జరపండి

**-ఎంపీడీవోకు సీపీయం వినతి**

*సారపాక, ప్రభాతవార్త :*



మండల పరిధిలో మొత్తం 18 పంచాయతీలు ఉండగా గతంలో కేవలం ఒక్క సారపాక పంచాయతీకే ఎన్నికలు జరగలేదని, రానున్న పంచాయతీ ఎన్నికల్లో సారపాక పంచాయతీలో కూడా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారి,ఎంపీడీవో కే.జమలారెడ్డికు అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. గత పది సంవత్సరాల నుంచి సారపాక పంచాయతీని మున్సిపాలిటీగా చేయాలని చెబుతూ ఎన్నికలు జరగకుండా ఆపడం వల్ల సారపాక ప్రాంతంలో ఐటీసీ పీఎస్‌పీడీ పారిశ్రామిక ఫ్యాక్టరీ ఉండడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి కొంత మాత్రమే అయిందని, ఎన్నికలు లేకపోవడంతో పాలకమండలి లేని లోటు కొట్టొచ్చినట్లుగా కనపడుతుందని, అందుకోసం అన్ని పంచాయతీలు ఒకేసారి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, తెలుగుదేశం మండల అధ్యక్షుడు తాళ్ళూరి జగదీష్, సిపిఐ జిల్లా సమితి నాయకుడు పేరాల శ్రీను, సుక్క పెల్లి బాలయ్య, నాయకులు రాయల వెంకటేశ్వర్లు, కనకం వెంకటేశ్వర్లు, ఎస్కే అబిదా పాల్గొన్నారు.

## పీఆర్టీయూ మండల కార్యవర్గం ఎంపిక

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండలం పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారంపూడి దశరథబాబు అధ్యక్షతన గురువారం లక్ష్మీనగరంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దుమ్ముగూడెం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్ళూరి వంశీమోహన్, బి.శ్రీనివాసరావులతో పాటు అసోసియేట్ అధ్యక్షుడిగా బి.మల్లికార్జున్‌రావు, ఉపాధ్యక్షులుగా ఆర్.కేజీయ, కార్యదర్శిగా ఆర్.నాగరాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి, ఉపాధ్యాయులు జ్యోతికుమార్, బి.శ్రీనివాస్, ఎల్.శివ, బి.లక్ష్మణ్, పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించిన జేసీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌రావు గురువారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కన్నాపురం రెవెన్యూ గ్రామంలో పెట్రోల్‌బంక్ నిర్మాణం జరుగుతుండడంతో ఫీల్డ్ ఇన్స్‌పెక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం.అశోక్‌కుమార్, గిర్దావర్ కల్లూరి వెంకటేశ్వరరావు, పలువురు రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తాలిపేరు ప్రధాన కాలువలో తూటికాడలు, పిచ్చిమొక్కలు తొలగింపు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*



తాలిపేరు ఎడమ ప్రధాన కాలువలో తూటికాడలు, పిచ్చిమొక్కలు పెరగడంతో నీటి ప్రవాహం తగ్గి ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందకపోవడం దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యగా తాలిపేరు అధికారులు ఎడమ ప్రధాన కాలువలో ఉన్న తూటికాడలను, పిచ్చిమొక్కలను గురువారం తొలగించారు. తాలిపేరు ఎడమ ప్రధాన కాలువ దుమ్ముగూడెం మండలంలోని అంజుపాక, కాటాయిగూడెం, అచ్యుతాపురం, సుబ్బారావుపేట, తదితర గ్రామాల వద్ద కాలువలో ఉన్న తూటికాడలను పిచ్చిమొక్కలను రెండు బృందాలుగా కూలీలను పెట్టి తీయించారు. అలాగే బండిరేవు, గోవిందాపురం, డిస్ట్రిబ్యూటర్ కాలువ, ఆర్డీ21ల వద్ద ఉన్న తూటికాడలను కూడా తొలగిస్తామని ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెయింటినెన్స్‌లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గత సంవత్సరం తాలిపేరు ఎడమ ప్రధాన కాలువలో తూటికాడలు, పిచ్చిమొక్కలు బాగా పెరగడంతో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందడం ఇబ్బందికరంగా మారింది. గత సంవత్సరం పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆయకట్టు చివరి రైతాంగం ఇబ్బంది పడకుండా పిచ్చిమొక్కలు తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**-దుమ్ముగూడెం కళాశాలను తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ విద్యాధికారి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*



విద్యార్థులు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి హెచ్.వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఆయన సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ముందుగా కళాశాల అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని, విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి కళాశాల పరిస్థితుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని తమ తమ గమ్యాలను చేరుకోవాలని సూచించారు. ప్రతి అధ్యాపకుడు కంప్లీట్ చేయాల్సిన సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. విద్యార్థిని, విద్యార్థుల హాజరు శాతం ఇంకా పెరిగేలా చూసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణిని ఆదేశించారు. అనంతరం కళాశాల రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అధ్యాపకులందరూ సమిష్టిగా కృషి చేసి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఆయన ఆదేశించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి తుమ్మల

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*



రాష్ట్రంలో నూతన విమానాశ్రయాల ఏర్పాటుకై కేంద్ర మంత్రికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు ఆవశ్యకతను కేంద్రానికి వివరిస్తూ పౌర విమానయాన కేంద్ర మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడును కలిసి వినతి పత్రం ఇచ్చారు. కొత్తగూడెంతో పాటు తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## మహ్మద్ ప్రవర్త బోధనలు, జీవన విధానం ఆచరణాత్మకం



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*

మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జిల్లా అహాలేసున్నతుల్ జమాతే కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో గురువారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, డీఎస్పీ రెహమాన్, బీఎస్పీ రాష్ట్ర నాయకుడు యెర్రా కామేష్, మాజీ కౌన్సిలర్ ఆహాలే సున్నతుల్ జమాతే పట్టణ అద్యక్షుడు రజాక్, ప్రధాన కార్యదర్శి సాధిక్‌పాషా, నాగ సీతారాములు, జినుగు బాలశౌరి, మోతుక్కూరి ధర్మారావులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనర్ని మతాలు, కులాలు భిన్న సంస్కృతుల నిలయం కొత్తగూడెం అన్నారు. కొత్తగూడెంలో 16 రాష్ట్రాల ప్రజలు ఉంటున్నారని గుర్తు చేశారు. అన్ని పండుగల అందరం కలిసి మెలిసి నిర్వహించుకుంటామని, మున్ముందు ఇదే సంస్కృతి కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్వర్, గౌస్, యూసుఫ్, ధర్మారావు, దస్తగిరి, రాజకుమార్, రెహమాన్‌లు పాల్గొన్నారు.

## కార్మికులకు లాభాల వాటాను వెంటనే ప్రకటించాలి

**- హెడ్డాఫీస్, జీఎం కార్యాలయం ఎదుట టీబీజీకేఎస్ ధర్నా**



*కొత్తగూడెం, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్ ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, తుమ్మ శ్రీను ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం, హెడానడఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రంలు పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ 2023-24 వార్షిక సంవత్స రంలో సాధించిన వెల్లడించడం, కార్మికులకు వాటా చెల్లింపులో జాప్యంపై టీబీజీకేఎస్ నిరసన తెలియజేస్తూ మెమోరాండం ఇవ్వడం జరిగింది. నిర్ధారిత 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి



ఉద్యోగులు, సూపర్‌వైజర్లు అధికారులు కార్మిక సంఘాలు అకుంఠిత దీక్షతో కృషి చేశాయన్నారు. సంస్థ అత్యధిక లాభాలు సాధించడం ఖాయ మని, ఉన్నతాధికారులు పదే పదే చెప్తూ వచ్చారని, కానీ ఆరు నెలలు గడిచిన ఇప్పటి వరకు వాస్తవ లాభాలను వెల్లడించడంలో జరుగుతున్న జాప్యం వల్ల కార్మికుల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. వెంటనే లాభాల వాటా 35 శాతం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసికర్ల కిరణ్‌కుమార్, కాగితపు విజయ్‌కుమార్, రాసూరి శంకర్, బూర్గుల రవికుమార్, కంచర్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు చెక్కులు అందజేసిన ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*



ఇటీవల గుండెపోటు కారణంగా మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు గురువారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు చెక్కులను అందజేశారు. దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించిన ఏఎస్సై చీమా కుటుంబానికి, చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించిన ఏఎస్సై శ్రీనివాసరావు కుటుంబాలకు తన ఛాంబర్‌లో చెకునకల రూపంలో భద్రతా సంక్షేమ నిధి నుంచి చేయూత ఫండ్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష నగదును అందజేశారు. పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యాలయం సూపరింటెండెంట్ సత్యవతిలు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో సమావేశం



*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల ఓటర్ల జాబివతాపై నమోదిత అన్ని రాజకీయ పార్టీలతో మండల స్థాయి సమావేశాన్ని ఎంపీడీఓ చలపతిరావు గురువారం సమావేశం నిర్వహించారు. రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రచురితం చేయడం జరిగింది. ఈ అంశమై నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని నమోదిత రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 14 నుంచి 21వ తేదీ వరకు తెలియజేయాలని అన్నారు. ఎంపీవో శ్రీనివాసరావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు రాజేశ్వరరావు మృతికి లగడపాటి సంతాపం

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*



తొలి దశ, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు అన్నవరపు రాజేశ్వరరావు ఖమ్మంలోని తన నివాసంలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని లగడపాటి రమేష్ చంద్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సంక్షేమ మండలి బోర్డును పక్షాళన చేయాలి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*

పోరాడి సాధించుకున్న తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును ప్రక్షాళన చేయాలని తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం శేషగిరిభవన్‌లో యూనియన్ జిల్లా అద్యక్షుడు వేరునపల మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సంక్షేమ మండలిని కార్మిక సంఘాల ప్రతినిధులతో పాలక మండలిని నియమించాలని, సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దారాదత్తం చేసే ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, పోగుల కోటేశ్వరరావు, సీతారాములు, కృష్ణ, సురేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## గణేష్ మంటపంలో అన్నదానం



*చుంచుపల్లి, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌కేనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎన్‌జీవోస్ రామారావు, గోవిందరావు, నవత రాజేశ్వరరావు, బాబు, కోటేశ్వరరావు, అంజిరెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో సమావేశం



*చుంచుపల్లి, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*

చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సాధారణ ఎన్నికల ఓటర్ల జాబితా మార్పులు చేర్పులపై ఎంపీడీవో అశోక్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకఉలతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... పంచాయతీలో రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని, ఓటర్ల జాబితా ప్రచురితమైన ఓటర్ల జాబితాలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే 14 నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించబడతాయని అన్నారు. రాజకీయ పార్టీ నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కే.సత్యనారాయణ, పాల్గొన్నారు.

## రాష్ట్ర హాకీ జట్టు కోచ్, మేనేజర్లుగా జిల్లా క్రీడాకారులు

*కొత్తగూడెం స్పోర్ట్స్, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*





హాకీ ఇండియా సబ్ జూనియర్ బాలుర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఉమ్మడి జిల్లాకు చెందిన సీనియర్ క్రీడాకారులు కోచ్‌గా ఆపాక నిఖిల్, మేనేజర్‌గా సర్వేష్‌లు వ్యవహరించ నున్నారని తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భీంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన నిఖిల్ హాకీ క్రీడలో ఎన్ఐఎస్ పూర్తి చేసి హాకీ ఇండియా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన లెవల్2 కోచ్‌గా అర్హత సాధించిన తొలి జిల్లా క్రీడాకరుడిగా గుర్తింపు పొందాడు. సర్వేష్ సైతం సీనియర్ జాతీయ క్రీడాకారుడిగా పేరు సాధించి హాకీ క్రీడలో ఎన్ఐఎస్ సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేశాడు. 14వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ హాకీ ఛాంపియన్‌షిప్ ఈ నెల 23 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని ఛండీగఢ్‌లో జరగను9న్నాయని అసోసియేషనర్ కార్యదర్శి భట్టు ప్రేంకుమార్ తెలిపారు. రాష్ట్ర జట్టుకు జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడాధికారి పరంధామరెడ్డి, హాకీ అసోసియేషన్ ఛైర్మన్ పల్లపోతు శ్రీనివాస్, అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కమార్, సలీంభాయ్, లగడపాటి రమేష్, జిల్లా కోచ్ ఇమాం, రాజ్‌కుమార్, కృష్ణవేణి, మంజుల, కవిత, సలీం, నాగరాజు తదితరులు తమ హర్షం వ్యక్తం చేశారు.

## ఆటో క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ రాష్ట్ర మూడో మహాసభను జయప్రదం చేయండి



జూలూరుపాడు, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): ఈ నెల 22, 23 తేదీల్లో జరిగే ఏఐటీయూసీ ఆటో రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జీపుజాతా ద్వారా జూలూరుపాడు విచ్చేసిన ఏఐటీయూసీ జిల్లా సమితికి పాపకొల్లు, చంద్రుగొండ ఆటో డ్రైవర్లు ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ... ఆటో మోటార్ రంగ సమస్యల పరిష్కారం కోసం 1969 సంవత్సరంలో మొట్టమొదటి సారి ఆటో రిక్షా డ్రైవర్ యూనియన్ స్థాపించడం జరిగిందని, నాటి నుంచి నేటి వరకు జెటీసీ ఆదరణలో అనేక పోరాటాలు నిర్వహిస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు, బత్తుల సత్యనారాయణ, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న అధికారులు

రుద్రంపూర్, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ నాళ్ల ఏరియాలో కొలువైన సిద్ధి విఘ్నేశ్వర స్వామి మంటపంలో వినాయక నిమజ్జనం అనంతరం గురువారం అన్నదానం చేశారు. ఏరియా జీఎం శాలెంరాజు, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని అన్నదానం చేశారు. ప్రతీ ఒక్కరికీ మంచి జరగాలని, పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. జీకేవోసీ పీవో శ్రీరామ్ రమేష్, సివిల్ డీజీఎం రామకృష్ణ, జీఎం పర్సనల్ శివకేశవరావు, ఎస్ఎస్‌వో శ్రీనివాసరావు, డీవైపీఎం మజ్జి మురళి, శ్రావణ్‌కుమార్, ఉపేందర్‌బాబు, అనీల్, ఏఐటీయూసీ నుంచి వీరస్వామి, సూర్య ప్రభ, నకరకంటి శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌వోల బదిలీలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): జిల్లాలో పనిచేస్తున్న వివిధ మండలాల తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అశ్వాపురం తహసీల్దార్‌గా నాగభవాని, పినపాక తహసీల్దార్‌గా రమేష్, టేకులపల్లి తహసీల్దార్‌గా ముజాహిద్, గుండాల తహసీల్దార్‌గా తోట సూర్యనారాయణ, దమ్మపేట తహసీల్దార్‌గా పానెం కృష్ణ, బూర్గంపాడు తహసీల్దార్‌గా ఇమ్మానియేల్, చుంచుపల్లి తహసీల్దార్‌గా స్వర్ణను నియమిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వెంటనే వారు తమతమ విధుల్లో చేరాలని సూచించారు.

## 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): ఈ నెల 28వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ



సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. గురువారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు హాల్‌లో ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాదులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని, మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీపడటం వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు వృధా కాజాలదని, ఇన్సూరెన్స్ కంపెనీ వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సమావేశంలో బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఇన్సూరెన్స్ కంపెనీకి సంబంధించిన న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, ఎస్వీ రామారావు, రామచంద్రారెడ్డి, అనుబ్రోలు రాంప్రసాదరావు, భాగం మాధవరావు, విజయ్‌కుమార్, మెండు రాజమల్లు, నాగేశ్వరరావు, చిరంజీవిరావులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆశ్రమంలో సంస్మరణ సభ



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): వైద్య, విద్య, రాజకీయ, సేవా రంగంలో విశేష సేవలు అందించి జిల్లా ప్రజలకు ఆదర్శంగా డాక్టర్ విజేందర్‌రావు, రామలక్ష్మణులు, ప్రసాద్‌లు నిలిచారని ప్రకృతి ఆశ్రమ నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం ప్రకృతి ఆశ్రమంలో ఈ ముగ్గురి సంస్మరణ సభను నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొక్కల వెంకటయ్య, నాగ సీతారాములు, బత్తుల కృష్ణయ్య, యెర్రా కామేష్, సుగుణారావు, సంగం వెంకటపుల్లయ్య, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి పాల్గొన్నారు.

## కాలువ పనులు అడ్డుకున్న బాధిత కుటుంబాలు



చండ్రుగొండ, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): మురుగు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధిత కుటుంబాలు గురువాఉం పనులు అడ్డుకున్నారు. తమకు నోటీసులు ఇచ్చి నష్టపరిహారం ఇచ్చిన తర్వాత పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పనులు చేపట్టేందుకు వచ్చిన జేసీబీల ముందు బాధిత కుటుంబాల సభ్యులు బైఠాయించడంతో పనులు నిలిపివేశారు. చండ్రుగొండలోని ప్రధాన సెంటర్ నుంచి లంకలవాగు వరకు, రావిచెట్టు సెంటర్ నుంచి బెండాలపాడు వెళ్లే రహదారికి మురుగు కాలువ మంజూరైంది. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.3.12 కోట్లు మంజూరయ్యాయి. రహదారి మధ్య నుంచి ఇరువైపులా 28 అడుగుల్లో డ్రైనేజీ నిర్మించేందుకు గ్రామస్తులు అంగీకరించారు. డ్రైనేజీ నిర్మాణంతో కొందరి ఇళ్లు దెబ్బతినే అవకాశం ఉంది. వారంతా తమకు నోటీసులు జారీ చేసి నష్టపరిహారం ఇచ్చాక పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఏఈ లఖన్ నాయక్‌ను వివరణ కోరగా... డ్రైనేజీ నిర్మాణంలో భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాల వారికి నోటీసులు జారీ చేసి నష్టపరిహారం ఇచ్చాక పనులు ప్రారంభించాలని జేసీబీ ముందు బైఠాయించడంతో పనులు నిలిపివేశామని అన్నారు.

## గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తుల అరెస్టు

చండ్రుగొండ, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను చండ్రుగొండలో గురువారం పట్టుకొని కొత్తగూడెం కోర్టుకు రిమాండ్ చేసినట్లు చుంచుపల్లి సీఐ వెంకటరమణ చెప్పారు. సీఐ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... తమిళనాడు రాష్ట్రం పెంగెనికి చెందిన సుబ్రహ్మణ్యం, మదన్, సురేష్, మదీనాలు పది కిలోల గంజాయిని తీసుకొని భద్రాచలం నుంచి విజయవాడ మీదుగా పెంగెనికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. చండ్రుగొండ బస్టాండ్ ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ముందస్తు సమాచారం మేరకు వారిని పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. నిషేధిత గంజాయికి అలవాటు పడ్డ ఈ నలుగురు గంజాయి విక్రయించిన సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో గంజాయిని బ్యాగుల్లో పెట్టుకొని దొరికినట్లు తెలిపారు. నలుగురు వ్యక్తులను, వారి వద్ద నుంచి పదికిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కొత్తగూడెం కోర్టుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

## శిక్షణా తరగతులకు హాజరైన బీఎంఎస్ నేతలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): అయోధ్యలో నిర్వహిస్తున్న అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) శిక్షణా తరగతులకు స్థానిక బీఎంఎస్ నేతలు హాజరయ్యారు. బీఎంఎస్ జాతీయ నేత లక్ష్మారెడ్డి మార్గదర్శనంలో టీకేశ్వర్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తరప్రదేశ్ నుంచి రాకేష్‌శర్మ పాల్గొన్నారు. ఈ నెల 1 నుంచి 10వ తేదీ వరకు దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో కార్మికుల సమస్యల పరిష్కారానికై నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలపై సుధీర్ గుర్దే ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. సీఎంపీఎఫ్‌లోని అవకతవకలు, లోప బూయిష్టమైన యాజమాన్యం నిర్వహణ తదితర విషయాలపై చర్చించారు. సింగరేణి తరపున మాధవ్‌నాయక్, సారంగపాణిలు పాల్గొన్నట్లు తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## పెసర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: కొత్వాల



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): ఉమ్మడి జిల్లాల రైతులు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన పెసర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఖమ్మం ఏఎంసీలోని డీసీఎంఎస్ పెసర కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల సందర్శించారు. పెసర రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం, పెసరలో ఉన్న వేరే పంట గింజలు, ఆపక్వంతో ఉన్న గింజలు, రంగుపోయిన పెసర్ల గురించి రైతుల ద్వారా తెలుసుకున్నారు. పెసర కొనుగోలును వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ సందీప్, డైరెక్టర్లు కంచెపు వెంకటేశ్వర్లు, తోళ్ల కోటయ్య, మారుతీ యట్టయ్యలు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం సింగరేణి ఉద్యోగుల ఒకరోజు జీతం అందజేత



కొత్తగూడెం, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): తెలంగాణ సచివాలయంలో వరద బాధితుల సహాయార్థం సింగరేణి కాలరీస్ ఉద్యోగుల ఒక్కరోజు జీతాన్ని రూ.10,25,65,273.18. చెక్కును సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు సీఎండీ బలరాం అందజేశారు. ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేని, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్‌రాజ్ ఠాకూర్, వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్, ఐఎన్‌టీయూసీ నుంచి జనక్ ప్రసాద్‌ల సమక్షంలో ఈ చెక్కును అందజేశారు.

## వరద బాధితుల కోసం నెలజీతం అందజేసిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, సెప్టెంబర్ 19 - (ప్రభాతవార్త): వరద బాధితుల సహాయార్థం తెలంగాణ సచివాలయంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన నెల జీతాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు అందజేశారు. నెల జీతం అందజేసిన ఎమ్మెల్యేను సీఎం అభినందించారు.



# దేశ ప్రజల దృష్టిని మళ్లించడానికే

### ఒకే జాతి, ఒకే ఎన్నికల నినాదం
### సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు పొన్నం

*బోనకల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

దేశ ప్రజల దృష్టిని మళ్లించడానికే ఒకేజాతి, ఒకే ఎన్నికలు (జమిలి ఎన్నికలు) అంటూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొత్త నినాదం ఎత్తుకుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు విమర్శించారు. మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో సిపిఎం గోవిందాపురం గ్రామశాఖల మహాసభలు సిపిఎం సీనియర్ నాయకులు ఏడునూతల లక్ష్మణ్‌రావు అధ్యక్షతన ఎర్రబోయిన నాగేశ్వరరావు నగర్‌లో గురువారం జరిగాయి. తొలుత గ్రామంలో సిపిఎం శ్రేణులు ర్యాలీ నిర్వహించాయి. సిపిఎం కార్యాలయం వద్ద అమర వీరుల జొన్నలగడ్డ రామయ్య, ఎర్రబోయిన నాగేశ్వరరావు, ఉమ్మనేని లక్ష్మినారాయణ స్థూపాల వద్ద తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల స్థూపానికి పూలమాలల వేసి ఘనంగా నివాళ్లర్పించారు.



అదేవిధంగా గ్రామంలోనే ప్రధాన సెంటర్‌లో సిపిఎం జెండాలు ఆవిష్కరణ చేశారు. మహాసభల ప్రారంభ సూచికంగా సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాదినేని నారాయణ సిపిఎం పతాకాన్ని ఎగుర వేశారు. సీతారాం ఏచూరి, బోడేపూడి చిత్రపటాలకు పొన్నం వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, బివికె ట్రస్ట్ మేనేజర్ ఎనిగండ్ల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరఆవు, జొన్నలగడ్డ సునీత, మాదినేని వీరభద్రరావు, పాపినేని రామ నర్సయ్యలు అమర వీరులకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సభలో పొన్నం మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతనే అనేక కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ ఒకటో కార్యదర్శిగా తమ్మారపు లక్ష్మణ్, రెండోశాఖ కార్యదర్శిగా పొన్నం రాంబాబు, మూడోశాఖ కార్యదర్శిగా కోట కాటయ్య, మహిళా శాఖ కార్యదర్శిగా నల్లమోతు వాణిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభల్లో సిపిఎం మండల కమిటీ సభ్యులు కిలారు సురేష్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, నాయకులు కళ్యాణపు శ్రీనివాసరావు, కారంగుల చంద్రయ్య, ఉమ్మనేని రవి, కళ్యాణపు బుచ్చయ్య, వల్లంకొండ సురేష్, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బ్యాగ్స్, బుక్స్ పంపిణీ



*బోనకల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

గ్రేస్ ఫౌండేషన్ తనికెళ్ల వారి దాతృత్వంతో బోనకల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం బ్యాగ్స్, బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పెద్దబీరవల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శారద మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలకు సాయం అందించిన గ్రేస్ ఫౌండేషన్‌కు, ఫాదర్ ఎర్నెస్ట్ పాల్‌కు వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుగులోత్ రామకృష్ణ, జిల్లా సత్యనారాయణ, మండేపూడి నరేష్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# మానసిక, శారీరకాభివృద్ధికి క్రీడలు దోహదం

*బోనకల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

పిల్లల మానసిక, శారీక అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని బోనకల్ సబ్ ఇన్స్‌పెక్టర్ కె.మధుబాబు అన్నారు. చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలు చిరునోముల పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పిల్లలకు





చదువుతో పాటు క్రీడా శిక్షణ ఎంతో అవసరమని, ఈక్రీడల్లో నిరంతరం సాధన చేస్తున్నట్లయితే పిల్లలు శారీరకంగా, బలవంతులుగా తయారై దాని ద్వారా మానసిక అభివృద్ధి చెందుతుందని అన్నారు. తద్వారా భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షల్లో ముందుండే అవకాశం ఉంటుందన్నారు. మరో అతిధి పుల్లయ్య మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలో బోధనతో పాటు ప్రతిరోజు క్రీడల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి బాల బాలికలకు వేర్వేరుగా క్రీడానైపుణ్యాలు నేర్పిస్తున్నట్టు తెలిపారు.

ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థను అభినందించారు. సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ తమ సంస్థ బోనకల్ మండలంలో అన్ని గ్రామాల్లో బాలల హక్కుల కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు బాలికలకు, రెండోరోజు బాలురకు క బడ్డీ, ఖోఖో, వాలీబాల్, షాట్‌ఫుట్, లాంగ్ జంప్ పోటీలు జూనియర్, సీనియర్ విభాగాల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు ప్రతి ఒక్కరికి మెడల్స్ అందిస్తున్నట్టు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, టీచర్లు, సంస్థ సిబ్బంది, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సెంటర్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

## రైలు కిందపడి యువకుని ఆత్మహత్య



*మధిర సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

వ్యక్తిగత కారణాలతో మనస్థాపానికి గురైన యువకుడు మధిర-తొండలగోపవరం రైల్వే స్టేషన్ల మధ్యన దెందుకూరు గ్రామ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. మధిర జి ఆర్ పి రైల్వే ఎస్‌సి వెణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు మృతుడు గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం పుట్లగూడెం గ్రామానికి చెందిన శెట్టి రఘువర్మ (22) అను వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. ఇతను మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో అమ్మమ్మ తాతయ్యల వద్ద ఉంటూ చదువుకుంటున్నాడు. ఇతను తనకు గల వ్యక్తిగత కారాణాల చేత మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తెలిపారు. విషయాన్ని తెలుసుకుని సంఘటన స్థలానికి వెళ్లి పంచనామ నిర్వహించినట్లు తెలిపారు. కేసుని ఖమ్మం జి ఆర్ పి ఎస్ఐ పి. భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థుల్లో క్రీడా ప్రతిభ ప్రదర్శనకు మండల క్రీడలు వేదిక

### - ప్రారంభమైన మండల స్థాయి పాఠశాల క్రీడలు

*మధిర సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను ప్రదర్శించేందుకు మండల స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలు వేదికలుగా మారతాయని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ షఫీ వుల్లా, ఎంఈవో వై. ప్రభాకర్ అన్నారు. మధిర మండల స్థాయి క్రీడా పోటీలు పట్టణంలోని టివియం ఉన్నత పాఠశాలలో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జాతీయ పతాకం, క్రీడా పతకాలను ఆవిష్కరించి అతిధులు ప్రారంభించారు. మధిర మండలంలోని 18 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాలుపంచుకుంటున్నారు. క్రీడల ప్రారంభం సందర్భంగా ఎంఈవో వై. ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మండల క్రీడలు



ఎంతగానో దోహదమవుతాయని తెలిపారు. చక్కని క్రీడాసూర్తి ప్రదర్శిస్తు మండల స్థాయి క్రీడలు విజయవంతం చేయాలని కోరారు. మండలస్థాయి క్రీడల విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విచ్చేసిన అతిథులు టివిఎం పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి మాదవదపు నాగేశ్వరరావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు, భరత్ విద్యా సంస్థల ఛైర్మన్ శీలం వెంకటరెడ్డి, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అంజన్‌బాబు, మండల స్థాయి క్రీడల ఇన్‌చార్జ వై. చిన్ని, చెరుపల్లి శ్రీహరి, బొగ్గుల శ్రీనివాసరెడ్డిలు కోరారు. ఈ క్రీడల ప్రారంభ



కార్యక్రమంలో మధిర మండల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొదటిరోజు క్రీడా పోటీల విజేతలు...

జూనియర్ గర్ల్స్ (అండర్ 14) ఖోఖో

విన్నర్స్ జి హెచ్ ఎస్ సిరిపురం, రన్నర్స్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్

సీనియర్ గర్ల్స్ (అండర్ 17) ఖోఖో

విన్నర్స్ జి హె ఎస్ సిరిపురం, రన్నర్స్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్

సీనియర్ బాయ్స్ (అండర్ 17) వాలీబాల్

విన్నర్స్ జడ్పీహెచ్‌ఎస్ మర్లపాడు, రన్నర్స్ టీజీఎం ఆర్ ఎస్, మధిర.

## నేడు కామేపల్లిలో దివ్యాంగులకు 50శాతం రాయితీపై ఆర్టీసీ బస్సు పాసులు పంపిణీ

*కామేపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలంలోని దివ్యాంగులకు టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ దినేష్‌కుమార్ కామేపల్లి మండలం ఏపీఎం కట్టా సురేందర్‌బాబు సూచన మేరకు శుక్రవారం టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిఫో వారిచే మండలంలోని దివ్యాంగులందరికీ ప్రత్యేక క్యాంపు పెట్టి 50శాతం రాయితీతో కూడిన బస్సు పాసులను జారీ చేయడం జరుగుతుందని గురువారం పేర్కొన్నారు. బస్సు పాసులు పొందుట కొరకు సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్‌ను, ఆధార్‌కార్డు జిరాక్స్‌ను, ఒక ఫోటోతో పాటు రూ. 50లను తీసుకుని కామేపల్లి మండల కేంద్రంనకు ఉదయం 10గంటలకు సెర్ఫ్ కార్యాలయానికి రావాలని కోరారు. ఈ సదవకాశాన్ని కామేపల్లి మండలంలోని దివ్యాంగులందరూ ద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# టేకులపల్లిలో జోరుగా గిరిగిరి దందా..

**అనుమతులు లేకుండానే వడ్డీ వ్యాపారం..**

**వడ్డీ వ్యాపారుల ఆగడాలుకు ఇల్లు,షాప్‌లు వదిలివెళ్తున్న బాధితులు**

**తుంగలో తొక్కుతున్న నిబంధనలు**



**టేకులపల్లి, ప్రభాతవార్త సెప్టెంబర్ 19:** టేకులపల్లి మండలంలో చాలా కాలంగా వడ్డీ వ్యాపారం గిరిగిరి దందా జోరుగా సాగుతోంది. రాను రాను వడ్డీ వ్యాపారుల ఆగడాలు మితి మీరిపోతున్నాయి. గోరంత అప్పు ఇచ్చి కొండంత వడ్డీ వసూలు చేస్తున్నారు. ఎదురివారి అవసరాలను కష్టాలను ఆసరాగా చేసుకొని వడ్డీ వ్యాపారులు పడగ విప్పుతున్నారు. టేకులపల్లి మండలంలో టేకులపల్లి, బోడు, సంపత్‌నగర్, బొమ్మనపల్లి, గ్రామాల్లో వడ్డీ వ్యాపారం వలన ఎన్నో కుటుంబాలు నష్టపోయాయి.వీరి వడ్డీ మాత్రం మాత్రం మారడం లేదు. అధిక వడ్డీ వసూలు చేస్తూ భాధితులను నరకయాతన చూపిస్తున్నారు.రూ. 5 నుంచి 10 వరకు వడ్డీ అప్పులు ఇస్తున్నారు. అధిక వడ్డీ కట్టలేక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితి సులభ వాయిదా పద్ధతి చెల్లించవచ్చు అంటూ ఆశ చూపుతూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇందులో గిరిగిరి దందా నడిపే వారే అధికంగా ఉన్నారు. వీరిని ఎక్కువంగా చిరు వ్యాపారులు ఆశ్రయిస్తున్నా రూ. 10వేలు అప్పుగా కావాలంటే వారికి 15వందలు నుంచి 2వేల కోత విధించి 8వేల నుంచి 8వేలు5వందల ఇస్తున్నారు.వీరి నుంచి రోజుకు వారిగా కొంత లేదా మరి కొందరికి 5 నుంచి 10 చొప్పున వడ్డీ వసూలుకు పాల్పడుతున్నారు. వారానికి కొంత చెల్లిస్తె సరిపోతుందని అంటూ మూడు నెలల కాలపరిమితి విధిస్తున్నారు. కానీ చివరికి మొత్తం చెల్లించేటప్పటికి తీసుకున్న దాని కంటే మూడింతలు ఎక్కువగా చెల్లించవల్సిన పరిస్థితి ఎదురవుతున్నది. ఎందుకు ఇంత వసూల్ చేస్తున్నారని ప్రశ్నిస్తె ఇది వడ్డీ వ్యాపారం ఇలానే ఉంటుందని బెదిరిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ చెల్లించకపోతే మీరు ఇచ్చిన ప్రాంసరీనోటు, మీరు సంతకం చేసిన చెక్ బుక్ మా వద్ద ఉన్నాయంటూ బెదిరింపులు పాల్పడుతున్నట్లుగా తెలుస్తోంది.టేకులపల్లి గ్రామ పంచాయతీలో ఓ వ్యక్తి సీజన్ బట్టి అక్రమ వ్యాపారలను నిర్వహిస్తున్న అడ్డు చెప్పే వారే లేరని ప్రజలు ఆరోపిస్తున్నారు.జిల్లా కేంద్రం నుంచి వ్యాపారస్తులు వచ్చి వారం వారం వసూలు చేపడుతున్నారని బాధితులు చెబుతున్నారు.

**దర్జాగా వడ్డీదందా..**

టేకులపల్లి మండలంలో ఎక్కువగా దర్జాగా వడ్డీ దందా నిర్వహిస్తున్న అక్రమ వడ్డీ వ్యాపారులు తమ దందాను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తున్నారు. మనీ లెండింగ్ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. అనుమతి లేకుండా ఈ దందా సాగిస్తున్నారు. వీక్లి ఫైనాన్స్ అంటూ టేకులపల్లి మండలంలోనిగ్రామాలోనికి తండాల్లోనికి కూడా వడ్డీ వ్యాపారం విస్తరించింది.వడ్డీ వ్యాపారంలో అత్యధికంగా రైతులు, చిరువ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలే ఉంటున్నారు.

**కుదువలో ఖాళీ చెక్కులు, టూవీలర్లు, ప్రామీసరినోట్, ఇండ్లకాగితాలు**

కొందరు వడ్డీ వ్యాపారుల్లో ఖాళీ చెక్కులు, టూవీలర్ బండ్లు, ప్రామిసరీ నోట్లు, ఏటీఎం కార్డులు, పట్టా పాసుపుస్తకాలు ఖాళీ స్థలాలు, కుదవపెట్టుకొని ఇచ్చే దళారులే అత్యధికంగా ఉన్నారు.తమ వద్దకు వచ్చే చిరు వ్యాపారులు రైతులకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే వడ్డీకి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ వ్యాపారులు 25 నుంచి 40 శాతం వడ్డీ వసూలు చేస్తూ చిరు వ్యాపారుల రక్తం పిండుతున్నారు. కొంతమంది దళారులు ఎలాంటి అనుమతులు లేకుండా చిరువ్యాపారులు, రైతులు, మధ్యతరగతి కుంటుంబాలకు అప్పులు ఇస్తు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.

**వడ్డీ వ్యాపారం పేదోడిపై భారం**

అప్పు తీసుకున్న వారు సకాలంలో చెల్లింపులు చేయకపోతే బెదిరింపులు వేదింపులు గురి చేస్తున్నారని భాదితులు వాపోతున్నారు. వ్యాపారం చేసుకునే చోట అమానించడం జరుతుంద, డబ్బులు ఇవ్వకపోతే జజారుకిరుస్తామని పరువుకు భంగం వాటిల్లేలా చేస్తున్నారని అంటున్నారు. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్పుకుంటే తమ పరువు పోతుందన్న ఉద్దేశ్యంతో ఎంత వడ్డీ అయిన చెల్లించక తప్పడంలేదంటూ భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీరి ఆగడాలను తట్టుకోలేక కిరాణం, స్వీట్స్‌షాప్ ఇండ్లు దుకాణాలను వదలి వెళ్ళిన సంఘటనలు గతంలో ఉన్నట్లు తెలుస్తోంది. మండల కేంద్రంలో రోజుకు చొప్పున వారానికి ఏడు రోజుల చొప్పున మూడు అప్పులు ఆరు వడ్డీలతో కొనసాగుతుంది.వడ్డీ వ్యాపారం చేయడానికి నిబంధనలు పాటించాలని, ఎక్కడ కూడా వ్యాపారులు ఈ అనుమతులు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు.మండల కేంద్రంలో జరుగుతున్న ఈ దందాను గురించి అధికారులకు తెలిసినప్పటికి పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంభదిత అధికారులు స్పందించి వడ్డీ వ్యాపారులస్తులపై చర్యలు తీసుకోవాలని, అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వ్యాపారుల నుంచి కాపాడాలని అప్పు బాధితులు కోరుకుంటున్నారు.

## ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి**

**- అన్నిశాఖల ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19 :**



ప్రజాశ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ ధ్యే యమని, ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరగాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం సమితిసింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అన్ని ప్రభుత్వశాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు అధికారులు అన్నిరకాల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాసమస్యలపట్ల వెంటనే అధికారులు స్పదించాలన్నారు. ప్రభుత్వం అమలుచేసే ప్రతిఒక్క పథకం అర్హులైన ప్రజలకు అందేలా చూసే బాధ్యత అధికారులదే అన్నారు. ఎవరికైనా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందని ఎడల నేరుగా వచ్చి తనను కలవాలన్నారు. ప్రజాసమస్యలపై ప్రజలు ఇచ్చిన ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డీఈ బి.రమేష్‌బాబు, ఎంఈవో వీరస్వామి, డాక్టర్ శివకుమార్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన డీఎంఎస్(ఎలక్ట్రికల్) ఆనంద్‌వెల్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గురువారం డీఎం ఎస్(ఎలక్ట్రికల్) ఆనం ద్‌వెల్ పర్య టించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియాలో 132కేవీ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాపట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఎంతగా ఉపయోగపడుతుందో నిర్లక్ష్యంచేస్తే ప్రమాదానికి అంతగా దారితీస్తుందన్నారు. ప్రతిచిన్న పనిలోనూ సేఫ్టీబెల్టు ఇతర రక్షణ పరికరాలు తప్పనిసరిగా ధరించాలన్నారు. వచ్చే నెల 2నుంచి 31వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించబడుతున్న స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా ఏరియాలో అన్ని సబ్‌స్టేషన్లలో పరిసరాలను శుభ్రం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, ఎస్ఈ ఎం.మధుసూదన్, డీవైఎస్ఈ శోభన్‌బాబు, ఈఈ విజయ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్**

**చర్ల, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు వార్షికోత్స వం ఈ నెల 21 నుంచి అక్టోబర్ 26కు తెలంగాణ వ్యాప్తంగా సమరోత్సాహంతో నిర్వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ పిలుపునిచ్చారు. పార్టీని నిర్మూలించే లక్ష్యంతో తలపెట్టిన ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా రాజకీయ, సైనిక పోరాటాలతో విరోచితంగా తలపడి ఓడిద్దామని అన్నారు. పీఎల్‌జీఏ విప్లవ ప్రజానీకం ఐక్యమై ప్రజా యుద్దానికి బలమైన పునాది వేయాలని, విప్లవోద్యమాన్ని కాపాడాలన్నారు. మావోయిస్టు పార్టీ ఆవిర్భవించి సెప్టెంబర్ 21 నాటికి రెండు దశాబ్దాలు పూర్తి చేసుకుంటుందని, ఈ రెండు దశాబ్దాల కాలంలో శత్రువు తలపెట్టిన అనేకమైనదాడులను, కష్టనష్టాలను తెలంగాణ ప్రాంతంలో పార్టీ ఎదుర్కొని పేద ప్రజలు కోసం కష్టాలకు ఒర్చి పనిచేస్తూ అనేక త్యాగాలు చేసి విజయాలు సాధించిందని అన్నారు. నూతన


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన

ప్రజాస్వామిక విప్లవ విజయం కోసం ప్రజాయుద్ధంలో వీరోచితంగా పోరాడి ప్రజా విముక్తి గెరిల్లాలు సైన్యం, కమాండర్ యోధులు, పార్టీ శ్రేణులు, ఎంతో మంది జైల్లో మొక్కవోని దీక్షతో పోరాడారని, అదేవిధంగా అనేకమంది సహచరులు పోగొట్టుకున్నామని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రగతిశీల శక్తులకు, పోరాట యోధులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవాభినందనలు తెలుపుతుందని అన్నారు. ఈ వార్షికోత్స వాలను వేడుకగా జరుపుకోవాలని ప్రజామీటింగ్‌లు, పాటలు, నృత్యాలు, నాటికలతో సంబురాలు జరుపుకోవాలన్నారు. ఈ రెండు దశాబ్ధాల కాలంలో వేలాది మంది కామ్రేడ్‌లు అమరులయ్యారని , ఇందులో కేంద్ర కమిటీ నుంచి గ్రామస్థాయి పార్టీ సభ్యులు, సాధారణ ప్రజల వరకు అనేకమంది విప్లవకారులు హత్యగావించబడ్డారని, 2023, డిశంబర్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టి 9 నెలలు గడువకముందే పది మంది పార్టీ నాయకులను పొట్టన పెట్టుకుందని అన్నారు. ములుగు జిల్లా, వెంకటాపురం అడవుల్లో కామ్రేడ్ సాగర్, మునిరాం, లక్ష్మణ్‌లను, కరకగూడెం మండలంలోని రఘునాథపాలెం వద్ద కామ్రేడ్ లచ్చన్న, తులసీ, రాము, దుర్గేష్, కోసీ, గంగాల్‌ను, దామెరతోగు వద్ద విజయేందర్‌ను కాంగ్రెస్ పార్టీ హత్య చేసిందని అన్నారు. పదేండ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ అనేకమంది విప్లవకారులను హత్య చేసిందని అన్నారు. వీరితో పాటు తెలంగాణ విప్లవోద్యమాన్ని పునఃనిర్మాణం చేయడంలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ వర్గీస్, మంగు, రాజు, ఉద్యలను మహారాష్ట్ర సీ-60 పోలీసులు అన్నంలో విషం ఇచ్చి పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపారని అన్నారు. ఈ అమరుల త్యాగాలు వృధాపోవని, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. మావోయిస్టు పార్టీని నిర్మూలించే విప్లవ ప్రతిఘాతుక పథకాన్ని ఓడించడానికి ప్రజలంతా ఐక్య ఉద్యమాలు చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న రాజహింసకు వ్యతిరేకంగా పోరాడాలని, పౌర ప్రజాస్వామ్య హక్కులను రక్షించి దళారీ నిరంకుశ బూర్జువా భూస్వామ్య వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామ్యం కండి, బ్రాహ్మణీయ హిందుత్వ, ఫాసిజానికి వ్యతిరేకంగా విస్తృతంగా లౌకిక ప్రజాస్వామిక శక్తులంతా ఐక్యమవ్వాలని, మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

# యూడైస్ పోర్టల్‌లో సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి





**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**

**ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పన**

**ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహణ**

**యూడైస్‌పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:**

యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్)లో విద్యాసంస్థల సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో యూడైస్‌పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాఠశాలలకు,కళాశాలలకు సంబంధించిన సమాచారం ఆన్‌లైన్‌లో యుడైస్‌లో నమోదు చేసే ప్రక్రియ తదితర వివరాలను అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్,ఉన్నత పాఠశాలలు కళాశాలల సంపూర్ణ సమాచారాన్ని యుడైస్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని కూడా తప్పనిసరిగా అందజేయాలని, సరైన సమాచారం సేకరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. యుడైస్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసేందుకు అవసరమైన సమాచారాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అధికారులకు అందజేసి సంపూర్ణంగా సహకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలోని స్కూల్ బస్సుల డ్రైవర్లందరికీ ట్రాఫిక్ నియమ నిబంధనలు, చిన్న పిల్లలు వాహనంలో ఉన్నప్పుడు పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించాలని అన్నారు.ప్రైవేటు పాఠశాలల ఆసోసియేషన్, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ప్రైవేటు పాఠశాలల డ్రైవర్లకు హెల్త్ చెకప్ నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే డ్రైవర్లందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేవో చెక్ చేయాలన అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో గుడ్, బ్యాడ్ టచ్‌లపై టీచర్లు పిల్లలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన, ప్రతి నెల మూడవ శనివారం పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా నిర్వహించాలని తరగతి గదులలో టిఎల్ఎం ప్రకారం విద్యాబోధన జరగాలన అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డిడి సోషల్ వెల్ఫేర్ కె.సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి.జ్యోతి, ఆర్‌సిఓలు,ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి ప్రోగ్రామ్ అధికారి రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన పాలేరు పాత కాలువ గండి పూడ్చివేత

**మంత్రి పొంగులేటి చొరవతో తాత్కాలిక మరమ్మతులు పూర్తి**

**20వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు**

**క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి**

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



పదిహేను రోజుల్లోపే పాలేరు పాత కాలువ మరమ్మతులను తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం, నమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. ఈ నెల 1వ తేదిన కురిసిన భారీ వర్షాలకు పాలేరు పాత కాలు వకు గండి పడింది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి వెంటనే ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేసి తాత్కాలిక మరమ్మత్తులకు ఆదేశించటమే కాకుండా ఎప్పటికప్పుడు పనులను స్వయంగా పర్యవేక్షించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించి 20వేల ఎకరల ఆయకట్టు పంటలకు నీరు అందేలా మంత్రి చర్యలు చేపట్టారు. రెండు వారాల్లోపే గండి పూడ్చివేసి పంటలకు సాగునీటిని విడుదల చేయటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఎన్నికలపై ప్రతిఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి



**శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్**

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యంలో ఓటు పునాది అని, ఎన్నికలపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక మమత ఆసుపత్రి రోడ్ నందు గల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో గురువారం ఎన్నికల అవగాహనపై విద్యార్థులను ఉద్దేశించి మాటాడారు. పాఠశాల మాక్ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ఓటు హక్కును వినయోగించుకున్నారు. విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడుతుందని, రాజ్యాంగ బద్ధంగా నిర్వహించబడే ఎన్నిక సమాజంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని, మంచి నాయకులను ఎన్నుకోవడం ద్వారా సమాజానికి ఎలాంటి మేలు జరుగుతుందో వివరించారు. మరియు భవిష్యత్తులో డబ్బుకి మద్యానికి ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని, అవగాహన కల్పించడానికి పాఠశాల స్థాయిలోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిజియం చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ క్రిష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్ శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, డీన్స్,కెవిఆర్ రాజశేఖరరెడ్డి, లక్ష్మీనరసింహ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## రాంక్యతండాలో ఉచిత వైద్య శిబిరం

**రఘునాథపాలెం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**

రఘునాథపాలెం మండలం మారుమూల రాంక్యతండాలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘాల ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఖమ్మం నగరంలోని సివికె హాస్పిటల్ వారు నిర్వహించిన శిబిరంలో రోగులను పరీక్షించి అవసరమైనవారికి మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్ శిబిరానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందచేశారు.

## అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల 30వతేదిలోపు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ల్యాబ్ అటెండెంట్స్15, స్టోర్ కీపర్/డాటా ఎంట్రీ ఆపరేటర్/స్టెనో/టైపిస్ట్/రికార్డ్ క్లర్క్/ రికార్డ్ అసిస్టెంట్7, రేడియోగ్రఫీ టెక్నిషియన్(ఆర్టి)-3, రేడియోగ్రఫీ టెక్నిషియన్(ఇసిజి)-2, రేడియోగ్రఫీ టెక్నిషియన్ (సిటి స్కాన్)-3, అనెస్థిషియా టెక్నిషియన్-4, ధోబి/ప్యాకర్స్-4, ఎలక్ట్రిషియన్-2, ప్లంబర్-1, డ్రైవర్ హెవి వెహికిల్-1, థియేటర్ అసిస్టెంట్-4, గ్యాస్‌ఆపరేటర్-2, వార్డుబాయ్-4, మొత్తం 52పోస్టులు ఉన్నట్లు ఆయన అన్నారు. విద్యార్హతలు నియమ నిబంధనలు కళాశాల వెబ్‌సైట్ డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.జిఎంసిఖమ్మం.గౌట్, జిల్లా వెబ్‌సైట్ ఖమ్మం.తెలంగాణ.గౌట్.ఇన్ నందు పొందుపర్చినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

## ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న గాన మాధురి

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



ఈనెల 22న గాంధీచౌక్ వర్తక సంఘ భవనంలో ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ ఆసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ మధుర గీతాలు గాన మాధురి సాయంత్రం 6.00గంటల నుండి జరుగుతుందని అధ్యక్షులు ఎస్.కె.అంజాద్ పాషా తెలిపారు. ముఖ్యఅతిధులుగాల డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, సుడా డైరెక్టర్ ముక్తర్ షేక్ పాల్గొంటారన్నారు. సీనియర్ గాయకులు ఎస్‌కె.అంజాద్ పాషా, కె.జనార్దన్‌రావు, యండి.జాఫర్, ఎస్.ప్రకాష్, ఆకుల గణపతిరాజు, గాయనీమణులు, సీనియర్ గాయకురాలు 32.గం.ల రికార్డ్ గ్రహీత మాలతీ నాయుడు, క్రిష్ణ శబరి, స్వప్న తదితరులు పాల్గొని మధుర గీతాలను ఆలపిస్తారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఖమ్మం ఘంటసాల సింగర్ దేవిప్రియకు ప్రత్యేక సన్మానం ఉంటుందని ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతులుగా రవీందర్, మొగిలి, రాంబాబులు వ్యవహరిస్తారని అన్నారు. కావున కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# విద్యార్థులు ఆటలు ఆడాలి

- చదువులో ముందుండాలి
- మణుగూరు మండల క్రీడోత్సవాల్లో

పినపాక ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 19 :* విద్యార్థులు ఆటలు ఆడాలి చదువుల్లో ముందుండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు నిర్వహించిన మండల పాఠశాలలస్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఆటలు ఆడటం వలన ఆరోగ్యంగా ఉండడంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గి చదువుకునే శక్తి లభిస్తుందన్నారు. మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు గ్రౌండ్ లెవలింగ్ కొరకు రూ.10లక్షలు మంజూరు చేయించినట్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల కొరకు ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ఏర్పాటుచేసి మెరుగైన విద్య అందజేస్తుందని ఆయన తెలిపారు. తొలుత విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి స్పోర్ట్స్ జెండాను ఆవిష్కరించి క్రీడోత్స వాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంఈవో వీరస్వామి, జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు హెచ్‌ఎం నాగశ్రీ, ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ ప్రిన్సిపాల్స్, హెచ్‌ఎంలు, పీఈడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 19 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా అశ్వాపురం మండలానికి చెందిన లబ్ధిదారులకు రూ.1.65లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మణుగూరు, అశ్వాపురం మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం(సీపీపీ) జక్కం రమేష్‌కు ఘనసన్మానం

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 19 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బంగ్లాస్ కాలనీ ఇల్లందుక్లబ్ నందు గురువారం కార్పోరేట్ జీఎం(సీపీపీ) జక్కం రమేష్ దంపతులను ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలంగా పనిచేసి ఈనెలలో పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా జక్కం రమేష్ దంపతులను ఏరియా జీఎం చేతులమీదుగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, మణుగూరు ఓసీపీవో శ్రీనివాసచారి, ఏఎస్‌వో వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, ఏరియా అధికారులు, ఇల్లందు లేడీస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 19 :* మణుగూరు ఛాంబర్ఆఫ్‌కామర్స్ ఆధ్వర్యంలో గురువారం మణుగూరులో ఇటీవల ముంపుకు గురైన సుందరయ్యనగర్, మేదరబస్తీ, ఆదర్శనగర్ గ్రామాల్లోని 120 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఛాంబర్ఆఫ్‌కామర్స్ ప్రతినిధులు మాట్లాడుతూ.. సుమారు రూ.1,20,000 విలువగల నిత్యావసర సరుకులను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కేటీ గ్రూప్స్ దోసపాటి నాగేశ్వరరావు, చాంబర్ఆఫ్‌కామర్స్ సెక్రెటరీ దండా రాధాకృష్ణ, వెచ్చా చంద్రశేఖర్, సతీష్, బేతంచర్ల వెంకటేశ్వరరావు, వలసాల వెంకటరామారావు, బాలు, మురళీ, నాగేశ్వరరావు, రాధాశ్యాం, సత్యనారాయణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి వాస్తవ లాభాలను ప్రకటించాలి

-టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 19 :*




సింగరేణి సంస్థ వాస్తవలాభాలను ప్రకటించి కార్మికులకు 35శాతం లాభాలవాటా అందించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక జీఎం కార్యాలయం వద్ద మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఏరియా వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణలు ఇచ్చిన పిలుపులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా ఏరియాలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశామన్నారు. సింగరేణి సంస్థ 2023-24 సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, సింగరేణి సంస్థ యాజమాన్యం వాస్తవలాభాలు ప్రకటించి కార్మికులకు 35శాతం లాభాలవాటా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు రామాచారి, పవన్‌కుమార్, పవన్, రాజ్‌కుమార్, ముఖేష్, నాగేశ్వరరావు, మస్తాన్, కృష్ణ, శ్రీకాంత్, వినయ్‌కుమార్, సత్యనారాయణ, సత్యపాల్, కనకయ్య, రేవన్, కుమారస్వామి, ప్రవీణ్, తిరుపతి, రాజేందర్, జోష్నా, సుప్రియ, వెంకటేష్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులకు ప్రోత్సాహం

- పినపాక ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 19 :* రాష్ట్రప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను, శిక్షణా తరగతులను చేతివృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో బీసీ డవలప్‌మెంట్ అధికారి ఇందిరతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా 16కులవృత్తుల వారికి ప్రోత్సాహం అందజేయాలని ఈ పథకం వర్తిస్తున్న లబ్ధిదారులు ముందుగా కామన్ సర్వీస్‌సెంటర్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకాన్ని అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ డవలప్‌మెంటు విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు సేవాలాల్‌సేన అధ్యక్షులుగా సురేష్‌నాయక్

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 19 :*



మణుగూరు మండల సేవాలాల్‌సేన అధ్యక్షులుగా తేజావత్ సురేష్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. గురువారం మణుగూరు మండల కేంద్రంలో జరిగిన సేవాలాల్‌సేన సమావేశంలో నూతన అధ్యక్షులుగా తేజావత్ సురేష్‌నాయక్‌ను ఎన్నికచేసినట్లు జిల్లా అధ్యక్షులు దరావత్ సురేష్‌నాయక్ తెలిపారు. సేవాలాల్‌సేన జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రత్నం నాయక్, బానోత్ నగేష్‌నాయక్, నాగరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 19 :*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల నందు గురువారం కైలాస్ సత్యర్థి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు లేని భారత్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, ఫౌండేషన్ నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం పర్యటన,

*పినపాక, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త)*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మండలంలో పర్యటించారు. అమరారం గ్రామానికి చెందిన యాలం పెంటయ్య దొర ఇటీవల మరణించగా ఆయన దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాండురంగాపురం పంచాయతీలో గల ఇప్పలగుంపు గ్రామానికి చెందిన కొమరం చంద్రయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఆయన దశదిన కర్మలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామనాధం, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పరిమి వెంకటేశ్వర్లు, తోలం కళ్యాణి, ఈసం భవతి, యువజన నాయకులు కొరసా ఆనంద్, పొనుగోటి చంద్రరావు, తోలం అర్జున్, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుమ్ము,ధూళితో ఇబ్బందులు పడుతున్నాం

### నిత్యం బొగ్గు లారీలతో ఇంట్లోకి ఎగిసిపడుతున్న దుమ్ము సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలి

*టేకులపల్లి,ప్రభాతవార్త సెప్టెంబర్ 19:*

టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గని నుంచి బొగ్గు లోడు టిప్పర్ల వల్ల వచ్చే దుమ్ము ధూళితో ఇంట్లో ఉండాలేని పరిస్థతి ఏర్పాడుతుందని గురువారం దాసుతండా



గ్రామస్థులు లారీలను ఆపి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా దాసుతండా గ్రామస్థులు మాట్లాడుతూ... రోజు 24గంటలు వందలాది



లారీలు కోయగూడెం ఓసి బొగ్గు లోడింగ్‌కు తిరుగుతున్నయని అన్నారు. లారీలు తిరుగుంతే ఇంట్లోకి దుమ్ము,ధూళి వెళ్ళి ఇంట్లో ఉండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు పనికి వెళ్ళి ఇంటికి వచ్చే సరికి ఇంట్లోకి దుమ్ము,ధూళి చేసి ప్రశాంతంగా ఇంట్లో ఉండే పరిస్థితి లేకుండా పోయిందని బాధను వ్యక్తం చేశారు. వారం రోజుల కిందట కూడా లారీలను నిలిపితే నిటిని పిచికారీ చేస్తమని ఒక్కరోజు మాత్రమే చేశారని అన్నారు. గ్రామస్థులు లారీలను నిలిపిన బాధను వినకుండా డిప్యూటి మేనేజర్ రవికుమార్ పట్టించుకోకుండా వెళ్ళారని అన్నారు. రోడ్లను మర్మమత్తులు చేయాలని, ప్రతిరోజు కనీసం రెండు పూటల నిటిని ట్యాంకర్



ద్వారా పిచికారీ చేయాలని కోరుతున్నారు. ఇంట్లో అన్నం తినే పరిస్థితి మొక్కలపై ఇంటి మొత్తన్ని దుమ్ముతో కమ్మొస్తుందని, రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించట్లేదని వాపోయారు. గుంతలు పడ్డ రోడ్లను మర్మమత్తులు చేయాలని కొత్త రోడ్లను వేయాలన్నారు. సింగరేణి ద్వారా రూ. కోట్లల్లో ఆదాయం ఉన్న రోడ్ల మర్మమత్తులు చేయకపోవడం, లారీలపై టార్పలిన్‌పై, ఓవర్‌లోడ్‌తో బొగ్గు రోడ్లపై పడుతున్న చర్యలు తీసుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు చూసి పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి అధికారులు, ప్రభుత్వం దుమ్ము, దూళికి నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సింగరేణి కార్మికులకు లాభాల వాటా 35శాతం పెంచాలి

### -జీఎం కార్యాలయం ఎదుట తెబొగకాసం ఆందోళన

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

సింగరేణి కార్మికులకు లాభాల వాటాను 35 శాతం ప్రకటించాలని తెబొగకాసం ఇల్లెందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్, సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్ ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం వెంటనే కార్మికులకు లాభాల వాటాను 35శాతం ప్రకటించాలని జీఎం కార్యాలయం ఎదుట తెబొగకాసం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు కేవలం 16శాతం మాత్రమే లాభాల వాటాను చెల్లించిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం పదేండ్ల



కాలంలో 32శాతానికి లాభాల వాటాను కార్మికులు అడగకుండానే పెంచిన ఘనత కేసీర్‌కే దక్కుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంవత్సరం ముగిసినప్పటికీ లాభాల వాటాను ప్రకటించకపోవడం పట్ల కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇట్టే అర్థమవుతుందని అన్నారు. కార్మికుల సంక్షేమం పట్ల కేసీఆర్‌కు ఉన్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని అన్నారు. ప్రకృతికి విరుద్ధంగా రక్తాన్ని చెమటగా మార్చి గర్మిలో కార్మికులు పడుతున్న కష్టాన్ని చూసి ఎవ్వరూ డిమాండ్ చేయకుండానే కేసీఆర్ ప్రభుత్వం ఏసీలకు అనుమతులిచ్చిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం లాభాల వివరాలను కార్మికులకు తెలియపరిచి వెంటనే కార్మికులకు 35శాలం లాభాల వాటాను పెంచి ప్రకటించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేవలం సింగరేణి కార్మికుల విషయంలోనే కాకుండా రాష్ట్ర ప్రజలను ప్రజాపాలన పేరుతో చేస్తున్న మోసాలను ప్రజలు ఎండగడుతున్నారని 9నెలల కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సత్యనారాయణ, 11వ వార్డు కౌన్సిలర్ జేకే శ్రీను, ఇల్లెందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, మహమ్మద్ అబ్దుల్, జబ్బర్, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, సంద ప్రవీణ్, లలితపాసి, మునిగంటి శివ, నెమలి నిఖిల్, బి.సత్యనారాయణ, పాలడుగు రాజశేఖర్, రామ్‌లాల్, మసూద్‌రబ్బు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ గేమ్స్ పేరుతో లక్షల్లో వసూళ్లు



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల స్థాయి జోనల్ గేమ్స్ పేరుతో రూ.లక్షల్లో వసూళ్లు చేసి క్రీడలకు హాజరైన విద్యార్థులకు నామమాత్రపు ఏర్పాట్లు చేసి బాధ్యత వహించాల్సిన ఉపాధ్యాయులు చేతులు దులుపుకున్నారని పడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ అన్నారు. మూడు మండలాలకు చెందిన హైస్కూల్స్, సంక్షేమ హాస్టల్స్, ప్రయివేటు విద్యాసంస్థల విద్యార్థులకు గురువారం నుంచి ఇల్లెందులో ప్రారంభమైన క్రీడలను పరిశీలిస్తే నామమాత్రపు ఏర్పాట్ల పరిస్థితి ఇట్టే అర్థమవుతుందని అన్నారు. ఇల్లెందుకు చెందిన వసతి గృహాల నుంచి భోజనాలకు ఒప్పందం చేసుకున్నట్లు భోజనాల నాణ్యతను చూస్తే అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు గ్రౌండ్‌లో అవసరాలకు తగ్గట్టుగా టెంట్లను ఏర్పాటు చేయకపోవడం, ఎండ తీవ్రత దృష్ట్యా చల్లటి నీటిని ఏర్పాటు చేయకుండా రెండు డ్రమ్ములను ఏర్పాటు చేసి అందులో పురపాలకం అందించే నీటిని ఏర్పాటు చేయడం, భోజనాలను చేసే సమయంలో విద్యార్థులు నీడకోసం చెట్లను, పుట్టలను వెతుక్కోవడం చూస్తే నిర్వాహకుల ఏర్పాట్ల తీరు అర్థమవుతుందని అన్నారు. క్రీడల పేరుతో రూ.లక్షల్లో డొనెషన్లను వసూళ్లు చేసి ఎవరి జేబుల్లోకి చేర్చుకున్నారో అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. కొంత మంది స్వార్థ ప్రయోజనాల కోసం విద్యార్థులు ఎండలో, రోడ్లపై నిలబడి బోజనాలు చేయాల్సిన దుస్తితి నెలకొందని అన్నారు. అంతే కాకుండా విద్యార్థుల నుంచి సైతం డబ్బులు వసూళ్లు చేయడం దౌర్భాగ్యమని పేర్కొన్నారు. ఇప్పటికైనా జోనల్ స్థాయి క్రీడల నిర్వహణను ఉన్నతాధికారులు పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మౌళిక వసతులను పరిశీలించి వసూళ్లు చేసిన ప్రతి పైసాపై అడిట్ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించాలి

*గుండాల, ప్రభాతవార్త:*

ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించి ప్రభుత్వ వైద్యశాలల వైద్యంపై భరోసా పెంచాలని జిల్లా వైద్యాధికారి డా.భాస్కర్ నాయక్ వైద్యులతో అన్నారు. గురువారం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యశాలలో ప్రజలకు అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పిరేషన్ బ్లాక్‌లో బాగంగా లక్ష్మిపూరం గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న ఎన్‌సిడి స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్యం కోసం వచ్చే వారికి అసౌకార్యం కలగకుండా చూడాలని అన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రేషన్ డీలర్‌పై కేసు నమోదు

*టేకులపల్లి, ప్రభాతవార్త , సెప్టెంబర్ 19:*

టేకులపల్లి మండలంలోని బేతంపూడి,సులానగర్ రేషన్ దుకాణల వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం విషయంలో గురువారం బేతంపూడి రేషన్ డీలర్‌పై కేసు నమోద్తైట్లు ఎస్ఐ పీ సురేష్ తెలిపారు. టేకులపల్లి ఎస్ఐ పీ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం..టేకులపల్లి మండలంలోని బేతంపూడి,సులానగర్ రేషన్ దుకాణల వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ప్రజా పంపిణి వ్యవస్థకి సంబంధించిన 36క్వింటాల రేషన్ బియ్యం బుధవారం రాత్రి పట్టుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యంను నిల్వ ఉంచిన విషయంలో బేతంపూడికి చెందిన రేషన్ డీలర్ ఆంగోత్ సంతూలాల్‌పై సివిల్ సప్లయ్ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ వైద్యశాల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు విడుదల



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలను ప్రభుత్వం విడుదల చేయడం పట్ల ఇఫ్టూ నాయకులు, కార్మికులు హర్షం వ్యక్తం చేవారు. గురువారం కార్మికులు 7నెలల బకాయి వేతనాలను విడుదల చేయడంతో కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంఆ ఇఫ్టూ అధ్యక్ష, కార్యదర్శులు మదుసుధన్, యాకూబ్‌షావళి మాట్లాడుతూ కార్మికులు వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సంబందిత శాఖ అధికారులకు, కలెక్టర్‌కు వినతులు అందించిన నేపథ్యంలో అధికారుల ద్వారా ప్రభుత్వానికి సమస్యను తీసుకెళ్లి కార్మికుల వేతనాలు విడుదలయ్యాయని తెలిపారు. మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు తదితర ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి విన్నవించిన నేపథ్యంలోనే వేతనాలు విడుదలయ్యాయని అన్నారు అంతే కాదు కార్మికుల వేతనాలను ఇతరత్రా వాటిని వినియోగంచకూడదని అన్నారు.

## పోషకాహారంపై అవగాహన సదుస్సు



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకుంటేనే తల్లి, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడీఎస్ సీడీపీవో అరుణకుమారి అన్నారు. గురువారల లెనిన్ నగర్-1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం మహోత్సవం సందర్భంగా ఐదు సంవత్సరాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన సదస్సును నిర్వహించారు. న్యాప్రీస్కూల్ కర్యులంను ఉపయోగిస్తూ మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో జరిగే మార్పులను వివరించారు. అంతే కాకుండా పోషణ మాసంను పురస్కరించుకుని అన్న ప్రసన, శ్రీమంత వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, ఉపాధ్యాయురాలు వి.విజయలక్ష్మి, మల్లీశ్వరి, సరిత, కమల, పద్మ పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే జారె

## మీ ఎమ్మెల్యే.. మీ ఊరిలో కార్యక్రమానికి శ్రీకారం

### ప్రజాపాలనలో రచ్చబండ

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన చెన్నాపురం గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. మీ ఎమ్మెల్యే మీ ఊరిలో అనే కార్యక్రమానికి శ్రీకారం





చుట్టిన జారె చెన్నాపురంలో ఓ చెట్టు కింద కూర్చొని రచ్చబండ కార్యక్రమం నిర్వహించి అధికారులతో ప్రజల ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామస్థులు అడిగిన ప్రశ్నలకు, సమస్యలకు అధికారుల నుండి సమాధానాలు రాబట్టారు. అనంతరం జారె మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు. గ్రామస్థుల సమస్యలు, ప్రతీ శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కరించబడాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ప్రతీ సమస్యను డాక్యుమెంటరీ రూపొందించి తనకు అందించాలని తద్వారా ప్రభుత్వానికి నివేదించి పరిష్కారామార్గాలు సుగమం అవుతాయని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు ప్రథమ పాత్ర పోషించాలని నేను అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే ప్రతీ అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి విధులు నిర్వహించాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా జారె తెలిపారు. ఇదిలా ఉండగా మారుమూల



అటవీ ప్రాంతంలో గల చెన్నాపురానికి దాదాపు 5 కిలోమీటర్లు బైక్‌పై జారె వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం



### చరిత్రలో ఏనాడూ భాగుపడలేదు

### మాజీ ఎమ్మెల్యే మెచ్చా

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

రైతు ఏడ్చిన రాజ్యం. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం చరిత్రలో ఏనాడూ భాగుపడలేదని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అన్నారు. గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో రైతులందరూ ఒక్కటై ఛలో ప్రజాభవన్‌కు పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకు పుట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడికక్కడ పోలీస్ స్టేషన్లలో నిర్బంధిస్తూ వారిపై కక్ష తీర్చుకుంటుందని ఆరోపించారు. రుణమాఫీ కోసం పోరుబాట పట్టిన రైతులను అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దీనిని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నా వ ం ని అన్నారు. రాజకీయ ం ఎార్టీల ప్రవేయం లేకుండా మొదలైన రైతుల ఉద్యమాన్ని ఎదుర్కోవడం అంటే రాజకీయంగా వెకిలి, మకిలి, చిల్లర వ్యాఖ్యలు చేసినంత సులువు కాదన్నారు. రుణమాఫీ చేసేంతరకూ కాంగ్రెస్‌ను బిఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదని అన్నారు.

## నష్టపోయిన రైతును ఆదుకోవాలి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*



ఫలం రాని (హాఫ్ టైప్) మొక్కలతో నష్టపోయిన సాగు దారుడికి న్యాయం చేయాలని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ ఫాం గ్రోవర్స్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు తుంబూరు మహేశ్వరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యలు గురువారం హైదరాబాద్‌లో ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సత్తుపల్లి మండలం నారాయణపురంకు చెందిన పుచ్చకాయల రమేష్ రెడ్డికి ఆయిల్‌ఫెడ్ సరఫరా చేసిన ఆయిల్‌ఫాం క్షేత్రంలోని ఫలం రాని మొక్కలతో నష్టపోయిన విషయం గతంలో ఆయిల్‌ఫెడ్ అధికారులకు, ఉద్యాన శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోని పరిస్థితుల నేపథ్యంలో కోర్టు ఆశ్రయించామన్నారు. కోర్టు విచారించిన అనంతరం సాగుదారుడికి న్యాయం చేయాలని ఆర్డర్ పొందామని కావున సహృదయంతో నష్టపోయిన రైతుకు సత్వరమే తగు న్యాయం చేయాలని కోరారు.

## దుర్గారావును పరామర్శించిన తాటి



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ నాయకులు జుజ్జూరు దుర్గారవును మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. గురువారం మండలంలోని తిరుమలకుంట ఆయన ఇంటికి వెళ్ళిన తాటి దుర్గారావు ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బైటి రాజేష్, వాడె నాగరాజు, కొనకళ్ళ శ్రీనివాసరావు, ప్రసాద్, గంగరాజు,వినోద్,రవితేజ పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలలో ఖాళీ పోస్టుకు ఆహ్వానం

*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ పోస్టు భర్తీకి అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. గురువారం ఓ ప్రకటనలో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ఖాళీగా ఉన్న పిజిటి ఇంగ్లీష్ పోస్టుకు గాను అర్హులైన మహిళా అభ్యర్థులు ఈనెల 25లోపు తమ దరఖాస్తులను మైనార్టీ పాఠశాలలో సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు పిజిలో ఇంగ్లీష్, బిఎడ్ నందు ఇంగ్లీస్ మెథడాలజీ చదివి ఉండాలని, మూడేళ్ళ అనుభవం ఉండాలని వివరించారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

మండలంలోని లబ్దిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందజేశారు. గురువారం మండలంలోని కన్నాయిగూడెం, కావిడగుండ్ల, కొత్త కన్నాయిగూడెం, కంట్లం గ్రామాలలో లబ్దిదారుల గృహాలకు నేరుగా వెళ్ళిన జారె వారికి ప్రభుత్వం నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. అదే విధంగా ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి



*దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,19,ప్రభాతవార్త ;*

గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయలని ఎంపిడివో రవీంద్రరెడ్డి అన్నారు.గురువారం మండల ప్రజా పరిషత్ కార్యలయంలో వార్డుల వారీగా తయారు చేసిన ముసాయిదా ఓటర్ లిస్టులకు సంబందించి అన్ని రాజకీయ పార్టీలు,జనరల్ సెక్రటరీలతో సమావేశం నిర్వహంచారు.ఏమైన అభ్యంతరాలు ఉంటే 21 తేది లోపు గ్రామ పంచాయతీ కార్యదర్శికి తెలియజేయలని తెలిపారు. ఈనెల 28 తేదిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రెండవ రోజు మండల స్థాయి క్రీడా పోటీలు



*దమ్మపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలో రెండవ రోజు ఉత్సాహంగా మండల స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. రెండవ రోజు మండలంలోని పలు పాఠశాలలకు చెందిన బాలురకు పార్కెలగండి పాఠశాల ఆవరణలో పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కబడ్డీ, రన్నింగ్ తదితర పోటీలు ఆసక్తిగా సాగాయి. కాగా పట్వారిగూడెం ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ దివాకర్ పోటీలను పర్యవేక్షించి విజేతలకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కీసరి లక్ష్మి, నోడల్ ఆఫీసర్ జగపతిరావు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురంలో గరిమెళ్ళ 34వ వర్ధంతి

*దమ్మపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*



సిపిఎం పార్టీ నాయకులు, కామ్రేడ్ గరిమెళ్ళ వెంకటేశ్వరరావు 34వ వర్ధంతి సభ మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలో గురువారం నిర్వహించారు. మోరంపూడి కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మోరంపూడి శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించగా దొడ్డా లక్ష్మినారాయణ గరిమెళ ్ళ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు, పెత్తం దారులు పేదలపై దౌర్జన్యాలు చేస్తున్న క్రమంలో అంకంపాలెం, కొడిశలగూడెం, రంగువారిగూడెం వ్యవసాయ కూలీల తరపున పేద ప్రజల తరపున మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని అన్నారు. అదే విధంగా ఈ ప్రాంతంలో సిపిఎం అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావూరి బ్రహ్మం, జాన్‌పాషా, పర్వతనేని కాంతారావు, రామారావు, నాగేశ్వరావు, ప్రసాద్, శ్రీరామమూర్తి, ప్రసాద్, వెంకట్, గంగాజి తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలు కాపాడాలి

## తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

*వైరా, సెప్టెంబర్19,(ప్రభాతవార్త):*

సాగునీరు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోకుండా కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. అతి భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాల్వ గండ్లు పండి గత 18 రోజుల నుండి సాగునీరు రాకపోవడంతో జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడటంతో రైతులు కల్లూరు ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ఆందోళనకు పిలుపునివ్వడంతో ప్రభుత్వం తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులను ముందస్తు అరెస్ట్, గృహ నిర్బంధం చేయడంతో గురువారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు



భవన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి తీవ్రంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని పాలేరు రిజర్వాయర్ సమీపంలో నాగార్జున సాగర్ ఎడం కాల్వ గండి మరమ్మత్తులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల పరిధిలో పంటలకు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆగస్ట్15 ప్రారంభం చేసిన సాగునీరు సాగర్ లింక్ కెనాల్ పూర్తి చేయకపోడంతో గోదావరి జలాలు అందించే అవకాశాలు లేకుండా పోయాయని రాంబాబు అన్నారు. సాగర్ ఎడమ కాల్వ గండ్లు సత్వరమే పూర్తి చేసి సాగునీరు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం మండల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, మాడపాటి వెంకట్, సంక్రాంతి పురుషోత్తం, పారుపల్లి శ్రీనాథ్, మల్లెంపాటి ప్రసాద్, గుడిమెట్ల కృష్ణవేణి, పాసంగులపాటి చలపతిరావు, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, షేక్ పాషా, షేక్ బాబు, చిత్తారు మురళి తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో మానవ హక్కులు చట్టాలపై శిక్షణ కార్యక్రమం

*వైరా, సెప్టెంబర్19,(ప్రభాతవార్త):*

స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ ఎదురుగా హ్యూమన్ రైట్స్ సొసైటీ కార్యాలయం నందు గురువారం మానవ హక్కులు, చట్టాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత చట్టాల్లో కొన్ని మార్పులు చేర్పులు జరిగాయని వాటికి అనుగుణంగా ప్రతిఒక్కరూ చట్టాలకు లోబడి ప్రతిఒక్కరూ పనిచేయాలని, గ్రామాల్లో ఉన్న ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని, హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు సూచించారు. వివిధ మండలాల నుండి వచ్చిన నూతన సభ్యులకు వారి చేతుల మీదుగా ఐడి కార్డ్స్ అందజేశారు. అనంతరం హ్యూమన్ రైట్స్



సొసైటీ సభ్యులు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకఉలు ఆదూరి ఆనందం, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్, బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు ఆదూరి మణి, రాష్ట్ర కన్వీనర్, లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్రనాథ్, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్‌కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఐలూరి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి కువ్వారపు విజయరావు, జిల్లా అధ్యక్షురాలు కరిశ రమణ, ఖమ్మం టౌన్ అధ్యక్షురాలు బొల్లెపోగు ప్రేమకుమారి, ఖమ్మం రూరల్ అధ్యక్షులు మాగం వెంకటేశ్వర్లు, వైరా మండల అధ్యక్షురాలు బుడిగ సునీత, ఉపాధ్యక్షులు ఇనపనూరి నాగార్జున్, కోశాధికారి ఇనపనూరి వెంకటేశ్వర్లు, కొణిజర్ల మండల అధ్యక్షులు కొమ్ము భద్రయ్య, కొణిజర్ల మండల సెక్రటరీ గొల్లమందల నాగేశ్వరరావు, బోనకల్ మండల అధ్యక్షులు తాళ్లూరు కిరణ్, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు నంద్రు కోటేశ్వరరావు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తల్లాడ మండల అధ్యక్షురాలు గంజాయి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలుంటే 21 లోపు తెలియజేయాలి

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 19 - ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీలకు సంబంధించి వార్డు వారీగా ఓటరు జాబితా ప్రచురితంగా జరిగిందని, ఏదైనా అబ్జెక్షన్స్ ఉంటే ఈ నెల 21వ తేదీ లోపు తెలియజేయాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒక కుటుంబానికి సంబంధించిన సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నారాయణ, ఏపీవో రంగ, వీరన్న, నాగమనీషా పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కృషి వల్లే మీటర్ల ఉత్తర్వులు జారీ

*మహబూబాబాద్, సెప్టెంబర్19, (ప్రభాతవార్త):*

మున్సిపాలిటి పరిధిలోని 2వేల కుటుంబాలకు పైగా ఇంటి మీటర్లు లేకపోవడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు గత కొద్దిరోజుల క్రితం విద్యుత్‌శాఖ సిఎండి, ఎస్.ఈ లతో మాట్లాడి సమస్యను పరిష్కరించి ఉత్తర్వులు జారీ అయ్యేలా కృషిచేశారని ఈ సందర్భంగా గురువారం వారికి మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ మీటర్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పట్టనంలోని వివిధ కాలనీల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇంటి నెంబరు లేకుండా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలందరికి 938రూపాయలు చెల్లించి విద్యుత్ మీటరు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ స్కీంను ఈ నెల 30వరకు పొడిగించడం జరిగిందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణు, నాయకులు మార్నేని రఘు, మార్నేని కిరణ్, డౌలగర్ శంకర్, ఖలీల్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## -క్రీడాపోటీల్లో పాల్గొన్న మండల స్థాయి పాఠశాలల విద్యార్థులు



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 68వ ఎస్జీఎఫ్ పాఠశాలల మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య ఎంఈవో సున్నం సమ్మయ్య హాజరయ్యార. ముందుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చిన్యాతో కలిసి క్రీడా మాంత్రికుడిగా పేరొందిన మెజర్‌ధాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం స్పోర్ట్స్ ఫ్లాగ్‌ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో సున్నం సమ్మయ్య మాట్లాడుతూ .. విద్యార్థులకు క్రీడలు మానసిక స్థితిని పెంచడంతో పాటు ఆందోళన నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడతాయని, కావున విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల, జోనల్ గేమ్ కన్వీనర్ రవిలాదేవి, ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరి నరేష్, గోనెల నాని, లెక్చరర్ సీ.హెచ్.నాగేశ్వరరావు, గేమ్ ఆర్గనైజింగ్ సెక్రటరి విద్యాసాగర్, కొత్తగూడెం పీడీ వేణుగోపాల్‌తో పాటు మండలంలోని పలువురు పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొనగా ప్రభుత్వ పాటశాలకు చెందిన విద్యార్థులు ఈ ఆటల పోటీల్లో పాల్గొని ఒక ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు మాత్రమే పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## క్రీడలు శారీరక ఉల్లాసానికి దోహదపడతాయి...



*కామేపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

క్రీడలు శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని కామేపల్లి తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎస్సై బి సాయికుమార్‌లు అన్నారు. కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో మండల స్దాయి క్రీడా పోటీలు గురువారం



ప్రారంభమైయ్యాయి. తొలుత హైస్కూల్ హెచ్ఎం ఏ శైల అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... ప్రతి విద్యార్ధి చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్దాయిలో ఉతనతమ స్ధానంలో నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడా పోటీలను ప్రపారంభించారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ రామారావు, పీడీ కొండలరావు, మండల పాఠశాల పీఈటీలు, ఉపాధ్యాయులు రమణ, బాలాజీ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్షణ్ కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత



*కామేపల్లి, సెప్టెంబర్ 19,, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం బాసిత్‌నగర్, గ్రామ పంచాయితీకి చెందిన పంచాయితీ కార్మికుడు లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందగా కామేపల్లి మండల పంచాయితీ వర్కర్లందరూ లక్ష్మణ్ కుటుంబానికి రూ. 5వేలు ఆర్ధిక సహాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వర్కర్లు అద్యక్షులు ఎం మల్లికార్జునరావు, ఉపాద్యక్షులు శీలపాక శేషయ్య, టి ఆనంతరాములు, రామకృష్ణ, వీరన్న, రాంజీ, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీపీఎస్ పాఠశాలలను సందర్శించిన ఎటీడబ్ల్యు

*కామేపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

వైరా ఎటీడబ్ల్యు జహీర్ దిన్ ఒడ్డుగూడెం, గోవిందరాల, టేకులతండా, జీపీఎస్, గేట్ కారేపల్లి పాఠశాలలను గురువారం సందర్శించారు. ఆయా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠవాలలకు సంబంధించిన వర్క్‌ను పరిశీలించారు. తరగతి వారీగా విద్యార్ధుల హాజరు, తెలుగు, ఆంగ్ల భాషలను చదవడం, రాయడం గణితంలో చతుర్విధ ప్రకియలతో పాటుగా ప్రతి విద్యార్ధులకు 15ఎక్కాలు రావాల్సిందిగా ప్రతి ఉపాధ్యాయుడు దత్తత తీసుకొని పని చేయాలని సూచించారు. ఎటీడబ్ల్యు జైరుద్దీన్‌తో పాటు ఎస్సీ ఆర్‌పీ బాల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వై రాజేశ్వరి, బబి సరస్వతి, బి చందా, ఉపాధ్యాయులు సపవాట్ కిషన్, కేవల్ పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి



*తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో సిపిఎం శాఖా మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ 2012వ సంవత్సరం తరువాత కొత్త రేషన్ కార్డులు ఇంత వరకు మంజూరు కాలేదని, పలు సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుల అవసరం తప్పనిసరి అయినా గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని, ఈ ప్రభుత్వం వచ్చి పది నెలలు కావస్తున్నా ఇంత వరకు రేషన్ కార్డుల ప్రక్రియ మొదలు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు రేషన్ కార్డు తప్పనిసరి అని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందిం రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన మహాసభలో కరకంటి శ్రీనివాసరావును నూతనకల్ శాఖా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ నన్నేసాహెబ్, గంధ్రమల ఆనందరావు, బండారు వెంకటేశ్వర్లు, వంగూరి లోకేశ్వరరావు, కళ్యాణపు వీరయ్య, దారెల్లి కృష్ణ, పమ్మి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ జలాలు విడుదల చేయాలి



*తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

సాగర్ జలాలను తక్షణమే విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఐబి డిఈ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి ప్రస్తుతం పొట్ట దశలో ఉందని, సాగునీరు లేక ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. వరితో పాటు మిర్చి, పత్తి, ఇతర పంటలను సాగు చేసిన రైతులకు నీరు లేకపోవడంతో ఎండిపోతున్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన డిఈ మాట్లాడుతూ కాలువ తెగిపోవడం వలన సాగర్ జలాలు ఆలస్యం అవుతుందని, అతి త్వరలోనే సాగర్ జలాలను విడుదల చేస్తామని, రైతులు ఆందోళనకు గురికావద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, అయినాల నరసింహారావు తదితరులున్నారు.

## ఎదుళ్ళ చెరువు శిఖంపై జాయింట్ సర్వే

*తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



తల్లాడలోని ఎదుళ్ళ చెరువు అక్రమాలపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు. గురువారం తల్లాడలో ఎదుళ్ళ చెరువు ఆక్రమణలకు గురైందని ఫిర్యాదు రావడంతో జిల్లా డిప్యూటి ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వే అధికారులు ధర్మారావు, తహశీల్దార్ వి. రవికుమార్, ఇరిగేషన్ డీఈఈ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేపట్టారు. చెరువు సమీపంలో నిర్మించిన గృహాన్ని బఫర్ జోన్ ఎఫ్‌డిఏ పరిధిలో ఉన్నాయా అని సర్వే చేయడం కోసం రాగా చెరువులో నీరు నిల్వ ఉండటంతో సర్వే చేయడానికి ఇబ్బందవుతుందని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు ఆషా, శ్రీనివాసరావు, గిర్దావర్ ఎం. భాస్కర్, సర్వేయర్ భారత్, పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం దాతృత్వం చాటుకున్న యర్రబోయినపల్లి గ్రామస్థులు



*కల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు మండల పరిధిలోని యర్రబోయినపల్లి కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మున్నేరు వరద బాధితులకు మేము సైతం అంటూ గ్రామంలో స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఎఎంసి చైర్మన్ భాగం నీరజా దేవి సమక్షంలో గురువారం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో అందజేశారు. సుమారు 75 వేల రూపాయలు విలువ చేసే సామాగ్రిని ఈ సందర్భంగా అందజేశారు. 10 క్వింటాళ్ళ బియ్యం,10 వేల రూపాయలు విలువ చేసే దుప్పట్లు, రూ. 15 వేలు విలువ చేసే చీరలు, నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, సొసైటి డైరెక్టర్ బండి శ్రీను, కాంగ్రెస్ నాయకులు పోట్రు అర్జున్‌రావు, పోట్రు సత్యం, కిలారి రామారావు, బత్తుల రాము, యువజన కాంగ్రెస్ నాయకులు పోట్రు చక్రి, నల్లగట్ల పుల్లయ్య, దొడ్డపనేని అప్పారావు, దొడ్డపనేని సుబ్బారావు, పాల్గొన్నారు.

## మండల స్థాయి రాజకీయ నాయకులతో సమావేశం



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*

గ్రామపంచాయతీ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా డ్రాఫ్ట్ ఫోటో ఎన్నికల జాబితాలో అభ్యంతరాలపై మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు గుర్తింపు పొందిన మండల స్థాయి రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.జమలారెడ్డి మాట్లాడుతూ .. ఓటర్ల జాబితా నందు అభ్యంతరాలు ఉన్న పక్షంలో ఈ నెల 21వ తేదీ లోపు వ్రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి ఎస్.సునీల్‌కుమార్, సూపరింటెండెంట్ బీ.రవీంద్రబాబు, వివిధ రాజకీయ పక్షాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

**-సారపాక పంచాయతీకు కూడా ఎన్నికలు నిర్వహించాలి**

**-అఖిలపక్షం నాయకులు**

గ్రామపంచాయతీ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ నాయకుల సమావేశం అనంతరం బూర్గంపహాడ్ మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీలు ఉన్నాయని, గతంలో 17 గ్రామపంచాయతీలకే ఎన్నికలు జరిపారని, సారపాక పంచాయతీకు అప్పుడు ఎన్నికలు జరగలేదని, పంచాయతీ 2వ ఎన్నికలలో సారపా గ్రామపంచాయతీకి మిగిలిన పంచాయతీలో కలిసి ఎన్నికలను నిర్వహించాలని అఖిలపక్షం నాయకులు తీర్మానం చేసి ఎంపీడీవో కే.జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ... గత పది సంవత్సరాల నుంచి సారపాక పంచాయతీని మున్సిపాలిటీగా చేయాలని చెబుతూ ఎన్నికలు జరగకుండా ఆపడం వల్ల సారపాక ప్రాంతంలో ఐటీసీ పీఎస్‌పీడీ పారిశ్రామిక ఫ్యాక్టరీ ఉండడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి కొంత మాత్రమే అయిందని, ఎన్నికలు లేకపోవడంతో పాలకమండలి లేని లోటు కొట్టొచ్చినట్టుగా కనపడుతుందని, అందుకోసం అన్ని పంచాయతీలు ఒకేసారి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు భజన సతీష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగ్గింపూడి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, తెలుగుదేశం మండల అధ్యక్షుడు తాళ్ళూరి జగదీష్, సిపిఐ జిల్లా సమితి నాయకుడు పేరాల శ్రీనివాసరావు, నాయకులు బెల్లంకొండ వాసుదేవరావు, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, వల్లా వెంకటనారాయణ, భూక్య శ్రీను, చుక్కపల్లి బాలాజీ, రాయల వెంకటేశ్వర్లు, ఎస్కె అభిధా తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఓటరు జాబితాపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం



*పెనుబల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

గ్రామ పంచాయితీ వార్డు వారీగా జాబితాను పంచాయితీ కార్యాలయం వద్ద గురువారం నోటీస్ బోర్డుపై ప్రకటించారు. జాబితా ముసాయిదాపై అభ్యంతరములు, సలహాలు, సూచనల కొరకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మండలంలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులతో తహశీల్దార్ ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, ఎంపిఓ ఉపేంద్ర తదితరులు సమావేశం నిర్వహించారు. ముసాయిదాలో అభ్యంతరాలను నాయకులు సూచించారు. ఒకే కుటుంబంలోని సభ్యులను వేర్వేరు వార్డులలో చేర్చారని, కొన్ని వార్డుల్లో నివాసం లేని వారిని చేర్చారని, ఓటు ఒక చోట, వార్డు ఒక చోట ఉందని, వివిధ పార్టీల నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, పొదిల భాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు చలమాల విఠల్‌రావు, గాయం తిరుపతిరావు, ఎంఎల్ నుండి బీరెల్లి లాజర్, కాటిని శ్రీను, బీఆర్ఎస్ నాయకులు గౌస్ పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు

*కల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం గ్రామ పంచాయితీలో గ్రామ సెక్రటరీ కటికి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, చండ్రుపట్ల గ్రామ పంచాయితీలో గ్రామ సెక్రటరీ ఎల్. లక్ష్మణరావు ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పొది, తడి చెత్త బుట్టలను ఏర్పాటు చేసి, డ్రైనేజీల్లో పూడిక తీతలు ఏర్పాటు చేసి, చెత్తను సేకరించి డంపింగ్ యార్డును తరలించారు. ఈ సందర్భంగా చండ్రుపట్ల ఎఎన్ఎం 1 ఎం. విజయకుమారి, ఎఎన్ఎం 2 కుసుమకుమారి హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి రోగులకు మందులు పంపిణీ చేశారు. పంచాయితీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గృహాలలో నిల్వ ఉండే నీటిని తొలగించి, సీజనల్ వ్యాధులు గురించి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీల సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగైదు రోజుల్లో కల్లూరు మధిర బ్రాంచ్‌కి సాగర్‌నీరు

**- ఎన్ఎస్‌పి ఈఈ లక్ష్మీనారాయణ**

*కల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

నాలుగైదు రోజుల్లో కల్లూరు మధిర బ్రాంచ్‌కి సాగర్‌నీరు చేరుతుందని ఎన్ఎస్‌పి ఈఈ ఎం. లక్ష్మీనారాయణ వెల్లడించారు. ఈ సంవత్సరం ప్రకృతి వైపరీత్యం వలన భారీ వర్షాల కురిసి పాలేరు రిజర్వాయర్ నుండి నీరు సరఫరా చేసి సాగర్ ఎడమ కాలువకు గండి పడిందని, ఈ గండిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చే పనిలో అధికారులు ఉన్నారని, జిల్లా మంత్రి, ఎమ్మెల్యే ఆదేశానుసారం పనిని చాలా తొందరగా పూర్తి చేసి రైతులకు సాగర్ నీటిని నాలుగైదు రోజుల్లో అందజేసే అవకాశం ఉందని, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# రుణమాఫీ కావాలంటే 'సెల్ఫీ దిగాల్సిందే'

**-రైతు కుటుంబ సభ్యుల సెల్ఫీ ఫోటోను యాప్‌లో అప్‌డేట్**
**-సభ్యులంతా లేకపోతే కుటుంబ పెద్ద తప్పనిసరి**
**-ఇది మాకుటుంబం అంటూ అఫిడవిట్ కూడా ఇవ్వాలి**
**-నేటి నుంచి 30వ తేదీ వరకు కొనసాగనున్న కుటుంబ నిర్ధారణ ప్రక్రియ**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

అన్ని అర్హతలున్నప్పటికి రేషన్‌కార్డు లేని కారణంగా రుణమాఫీ కాని రైతుల కుటుంబాల నిర్ధారణ (ఫ్యామిల్లీ గ్రూపింగ్) ప్రక్రియ గురువారం బైరవునిపల్లి గ్రామంలో ప్రారంభమైంది. ఈ నెల 19వ తేదీ నుంచి ఈనెల 30వ తేదీ వరకు అంటే పన్నెండు రోజుల పాటు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు కుటుంబాల నిర్ధారణ ప్రక్రియ నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో షెడ్యూల్డ్ వారీగా కొనసాగనున్నది.. మండల వ్యవసాయశాఖ ఏఇవోలు గ్రామాలలోకి వెళ్ళి ఆయా రైతు కుటంబాలను నిర్ధారణ చేస్తున్నారు. ఇందుకోసం సదరు రైతు కుటుంబ సభ్యులంతా కలిసి ఓ సెల్ఫీ ఫోటో దిగాల్సి ఉంటోంది. ఈ సెల్ఫీ ఫోటోను అధికారులు వ్యవసాయశాఖ ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. అలాగే, తమ కుటంబ సభ్యుల వివరాలతో కూడిన అఫిడవిట్‌ను కూడా రైతుల నుంచి తీసుకుంటున్నారు. ఈ అఫిడవిట్‌ను కూడా అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ సెల్ఫీ ఫోటోలో కుటుంబ సభ్యులంతా ఉండాలి. లేనిపక్షంలో కనీసం కుటుంబ పెద్ద తప్పని సరి చేసారు. రైతు కుటంబ పెద్దలు చాలా మంది స్ధానికంగా ఉండటం లేదు. ఇతర ప్రా ంతాలలో ఉన్న వారు



తమ గ్రామానికి వచ్చి ఈ సెల్ఫీ ఫోటోలు, అఫిడవిట్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను మండల వ్యవసాయ అధికారులు గ్రామాలకు వెళ్ళి చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ మూడు విడతలుగా సాగింది. ఒక్కో రైతు కుటంబంలో రూ.2 లక్షలు మేరకు పంట రుణాలను మాఫీ చేస్తోంది. మూడు విడతలుగా జరిగిన ఈ రుణమాఫీ ప్రక్రియ వలన నేలకొండపల్లి మండలంలో దాదాపు 7,475 మంది రైతులకు రుణమాఫీ జరిగింది. వీరిలో మొదటి వడతగా రూ.లక్ష లోపు రుణం ఉన్న రైతులు 4,262 మంది, రెండవ విడతగా రూ.లక్షన్నర లోపు రుణం ఉన్న రైతులు 2,023 మంది, మూడవ విడతగా రూ.2 లక్షలు లోపు రుణం ఉన్న రైతులు 1190 మంది ఉన్నారు. వీరందరికి మూడు విడతలు గా రుణమాఫీ చేసారు. రేషన్‌కార్డులు లేని కారణంగా మండల వ్యాప్తంగా 4,450మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. రేషన్‌కార్డులు లేకపోవడం, మరి కొన్ని ఇతర కారణాల వలన మండలంలో మరికొంత మంది రైతులకు కూడా రుణమాఫీ వర్తించలేదు. ఇలా కుటుంబ నిర్ధారణ కాని రైతుల జాబితాను వ్యవసాయశాఖ బ్యాంకర్ నుంచి సేకరించి మండల వ్యవసాయ అధికారులకు పంపింది. ఈ జాబితా ప్రకారం రైతు కుటుంబాల నిర్ధారణ ప్రక్రియ కొనసాగుతుంది. చాలా మంది రైతు కుటుంబాల్లోని కుటుంబ పెద్దలు విదేశాలలో ఉన్నారు. వారి కుటంబ సభ్యులు ఇక్కడి వారి భూములలో వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇలా విదేశాలలో ఉన్న రైతులకు సంభందించిన వారి వివరాల జోలికి వ్యవసాయశాఖ అధికారులు వెళ్ళడం లేదు. ఈ జాబితాను ప్రస్తుతం ప్రక్కన పెట్టారు. హైదరాబాద్ లేదా ఇతర నగరాలలో ఉంటున్న రైతు కుటంబ పెద్దలు తమ స్వగ్రామాలకు వచ్చి సెల్ఫీ ఫోటోలు దిగి అఫిడవిట్‌లు ఇవ్వాల్సి ఉంటుంది.

**-కుటుంబ నిర్ధారణ ప్రక్రియ వేగవంతం చేస్తున్నాం**
**-మండల ఏవో దేశబోయిన అరుణకుమారి వెల్లడి**



అన్ని అర్హతలు ఉన్నప్పటికి రుణమాఫీ కాని రైతులకు సంభందించి రైతు కుటుంబ నిర్ధారణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి గురువారం స్ధానిక 'ప్రభాతవార్త'కు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రైతు కుటంబ నిర్ధారణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆమె చెప్పారు. రుణమాఫీ కాని చనిపోయిన రైతుకు సంభందించిన సెల్ఫీ ఫోటోను ప్రస్తుతం తీయటం లేదన్నారు. ప్రకటించిన షెడ్యూల్డ్ ప్రకారం నిర్ణీత సమయంలో ఫ్యామిల్లీ నిర్ధారణ కేంద్రాలకు రుణమాఫీ కాని రైతులు వారి కుటుంబ సభ్యులతో కల్సి ఆధార్ జీరాక్స్ కాపీలను తమతో తీసుకుని వెళ్ళి యాప్ నందు సెల్ఫీ ఫోటో దిగి వెళ్ళాలని ఆమె తెలిపారు.

# ఎట్టకేలకు నేషనల్ హైవే పైన నేలకొండపల్లికి ఎంట్రి, ఎగ్జిట్ లభ్యం

**-యవత పోరాటం, మంత్రి పొంగులేటి, ఎంపి రఘురామరెడ్డి కృషి ఫలితం**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

ఎట్టకేలకు ఖమ్మం టూ కోదాడ నేషనల్ హైవే రహదారి నుంచి నేలకొండపల్లి గ్రామంలోకి వెళ్ళేందుకు ఎంట్రి, ఎగ్జిట్ రహదారి సౌకర్యంకు సంభందిత నేషనల్ హైవే అథార్టీ అధికారులు గ్రీన సిగ్నల్ ఇచ్చారు. నేషనల్ హైవే 365ఏ పైన మోర్లబండ వాగు దగ్గర (రైస్‌మిల్లు ఎదురుగా) ఖమ్మం వైపుకు వెళ్ళటానికి ఎంట్రి, ఖమ్మం నుంచి వచ్చేటప్పుడు హైవే పై నుంచి దిగటానికి ఎగ్జిట్ మంజూరైంది. ఈ ఎంట్రి, ఎగ్జిట్ రహదారిని సాధించేందుకు నేలకొండపల్లి ప్రాంతకు చెందిన యువకుల పోరాట ధీక్ష ఆంధోళనల ఫలితంగా సాధ్యమైంది. ఈ నేషనల్ హైవే నుంచి నేలకొండపల్లి గ్రామం లోకి ఎంట్రి,



ఎగ్జిట్ రహదారి సౌకర్యం కోసం నేలకొండపల్లికి చెందిన యువనేత కొమ్మూరి నరేష్ ఆధ్వర్యంలో అబ్దుల్, మొగరపు రోషయ్య, ఎండి వాజిద్,

పచ్చా కృష్ణారావు, ముక్తవరపు కిశోర్, పగిడికత్తుల నాగేశ్వరరావు బృందం మండల ప్రజల సహకారంతో చేసిన ఆంధోళనల పోరాట ఫలితం చివరికి దక్కింది. స్ధానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహయం రఘురామరెడ్డి కృషి వలన ఖమ్మం-కోదాడ నేషనల్ హైవే పైన నేలకొండపల్లిలోకి వచ్చేందుకు ఎంట్రి, ఎగ్జిట్



రహదారి సౌకర్యం సాధ్యమైంది. దీంతో నేలకొండపల్లి మండల వ్యాప్తంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంట్రి, ఎగ్జిట్ సాధించేందుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామరెడ్డికి యువనేత కొమ్మూరి నరేష్ బృందం గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంట్రి, ఎగ్జిట్ సాధించేందుకు తాము చేపట్టిన ధర్నా, ఉద్యమ, పోరాట ఆంధోళనకు సహకరించిన ప్రజలు అందరికి కొమ్మూరి నరేష్ బృందం కృతజ్ఞతలు తెలుపుకున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలించిన సామాజిక కార్యకర్త

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేసే ఒక అరుదైన అవకాశం సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్‌కు దక్కింది. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో సమాచార హక్కు చట్టం -2005, సెక్షన్ (2జే) ప్రకారం రికార్డుల తనిఖీకి కోసం నేలకొండపల్లికి చెందిన ఆర్టీఐ సామాజిక కార్యకర్త, అమ్ ఆద్మీ పార్టీ నాయకుడు పసుమర్తి శ్రీనివాస్ ఇటీవల ధరఖాస్తు చేసుకున్నారు. దీంతో సదరు అమ్ ఆద్మీ పార్టీ నాయకుడు పసుమర్తి శ్రీనిదవాస్‌కు రికార్డులను పరిశీలించి, తనిఖీ చేసేందుకు నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ అనుమతి ఇచ్చారు. దీంతో గురువారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు అన్ని రికార్డులను శ్రీనివాస్ తనిఖీ చేసారు. రిసెప్షెన్‌బుక్, ఎఫ్ఐఆర్, ఇండెక్స్, జీడి ఎంట్రి, చార్జ్‌షీట్‌బుక్, కేస్‌డైరీ, ఫైనల్ రిపోర్టులను ఆయన పరిశీలించారు. ఈ రికార్డుల తనిఖీకి పోలీసు సిబ్బంది సహకరించారు.

## 21న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

ఎండి పోతున్న పంటలకు వెంటనే సాగర్ నీరు సరఫరా చేయాలని కోరుతూ ఈ నెల 21వ తేదీ ఉదయం 10గంటలకు నేలకొండపలి లోని ఎన్ఎస్‌పి సబ్‌డివిజన్ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన చేయనున్నట్లు నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. తొలుత ఆంధోళనా కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ జరపాలని అనుకున్నప్పటికి దాన్ని ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసినట్లు ఆయన చెప్పారు. శనివారం రోజున జరనుగనున్న ధర్నా ఆంధోళనలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మల్లిబాబు యాదవ్ పరామర్శలు

*కామేపల్లి,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబడిపూడి రంగయ్య, సాతానిగూడెం గ్రామానికి చెందిన బొలిగొర్ల సురేష్‌ల దశదినకర్మలో జోగ్గూడెం గ్రామానికి చెందిన హట్కర్ బుల్లి సంవత్స రికలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె ఫతే మహమ్మద్, బానోత్ నర్సింహనాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, జరపల లక్ష్మణ్‌నాయక్, పాటిబండ ప్రసాద్, చింతల వెంకయ్య, శీలం పులన్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, నాగండ్ల జగ్గయ్య, అంబడిపూడి శ్రీను, బాధావత్ నాగరాజు, బండి లక్ష్మినర్సు, గుగులోత్ రవి, అంబడిపూడి సత్యం, కొమ్మినేని కృష్ణయ్య, సత్తి వీరబాబు, మెట్టెల సైదుబాబు, దుద్దుకూరు నాగేశ్వరరావు, బాధావత్ బాబు, యలమద్ది యాదగిరి, హట్కర్ శంకర్, హట్కర్ జాంకీలాల్, జరపల గణేష్, లక్ష్మయ్య అజ్మీర భీముడు, జరపల రాజేష్, జరపల రవీందర్, హట్కర్ పార్వతి, జరపల చిన్ని, జరపల హరిదాస్, జరపల చంద్రునాయక్, జరపల మోతిలాల్‌నాయక్, మాజీ ఎంపీటటీసీ బట్టు శంకర్‌నాయక్, జరపల పుల్‌సింగ్, భూక్యా లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు.

## విద్యార్థులు చదువల్లో రాణించాలి...

*కామేపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

దాతల సహకారంతో విద్యార్థులు చదువులో మరింతగా రాణించాలని కామేపల్లి ఇన్‌చార్జి ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వరఉ్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొత్తలింగాల యుపీఎస్ పాఠశాల విద్యార్ధులకు కొత్తలింగాల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తుమ్మలపల్లి వెంకటరమణ సహకారంతో విద్యార్ధులకు షూ, బ్యాగు, బెల్టు, టైలను



ఉచితంగా వితరణగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలిక అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన విధానం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దాతలు ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపాలిటీ ఆర్ఐ వజ్జా రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు సీతారామారావు, శ్రీదేవి, సరోజిని, తావుర్యా, కార్యదర్శి యాకన్న, గ్రామ పెద్దలు తుమ్మలపల్లి వీరయ్య, పగిడిపల్లి ప్రభాకర్, విద్యార్ధుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 3లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఇందిరా డెయిరీ సభ్యులకు పాడి గేదెల కొనుగోలుకు కార్పొరేషన్‌ల ద్వారా రుణ సదుపాయం**

**ఇందిరా డెయరీ గ్రౌండింగ్‌కు వేగంగా కార్యచరణ - కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**
3లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ కార్యచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో స్ధానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఇందిరా డెయిరీపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా డెయిరీ విజయవంతంగా నిర్వహణకు గాను పాల ఉత్పత్తి, పాలసేకరణ, మార్కెటింగ్‌కి రవాణాకు పకడ్బందీ ప్రణాళిక చేయాలన్నారు. ఇదివరకు డెయిరీలకు పాల సరఫరా చేస్తున్నవారికి గేదెల పెంపకంలో అవగాహన ఉన్నవారికి గేదెల షెడ్డు,పశుగ్రాసం లభ్యత ఉన్నవారికి మరో యూనిట్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో 8 నుండి 10 పాల సేకరణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, కేంద్ర ఏర్పాటుకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ తర్వాత చిల్లింగ్ యూనిట్‌కు తరలింపునకు కార్యచరణ చేయాలన్నారు. 4 నుండి 5వేల లీటర్ల పాల చిల్లింగ్ సామర్థ్యం గల చిల్లింగ్ యూనట్‌కి భవన గుర్తింపు చేసినట్లు అట్టి భవనంలో చిల్లింగ్ యూనిట్‌కై రెన్నోవేషన్ పనులు చేయాలన్నారు. వాహనాలు వచ్చి వెళ్ళేట్లు రోడ్ల నిర్మాణం చేయాలన్నారు.ఇందిరా డెయిరీలో సభ్యత్వం కలిగిన 40వేల మంద సభ్యులకు ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనారిటీ వర్గాల వారిగా విబజన చేసి, ఆయా వర్గాల కార్పొరేషన్ల ద్వారా పాడి యూనిట్ల కొనుగోలుకు రుణ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. పాడి గేదెల యూనిట్ల ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాల చెక్ లిస్ట్ రూపొందించి, గ్రౌండింగ్‌కు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమీక్షలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు, మనోహర్, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి.జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, విజయ డెయిరీ ఉప సంచాలకులు మురళీ మోహన్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు తరలిస్తున్న బోట్లు పట్టివేత



**-ఇద్దరు మిలీషియా, ఇద్దరు కమిటీ సభ్యులు అరెస్టు**

**-ఒక డీసీయం వ్యాన్, రెండు ట్రాక్టర్‌లు, రెండు ద్విచక్రవాహనాలు, కార్డిక్స్ వైర్ బండిల్స్ స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్**



**చర్ల, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌ఘడ్‌లోని సౌత్ బస్తర్ డివిజన్ తెలంగాణ స్టేట్ కమిటీకు చెందిన మావోయిస్టులు వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో ఉన్న చింతవాగు, తాలిపేరు నది దాటేందుకు ఉపయోగించే మరపడవలు, (బోట్లు) కాకినాడ ప్రాంతం నుంచి చర్ల మీదుగా ఛత్తీస్‌ఘడ్ తరలిస్తుండగా .. వాటిని పోలీసులు చాకచక్యంగా పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి చర్ల పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ వివరాలను వెల్లడించారు. స్థానిక పోలీసులు, స్పెషల్ పార్టీ, సీఆర్‌పీఎఫ్ 141సీ బెటాలియన్ సభ్యులు గురువారం మండలంలోని చింతగుప్ప, బోధనెల్లి అటవీ ప్రాంతంలో ఏరియా డామినేషన్ చేస్తుండగా చింతగుప్ప గ్రామ అటవీ ప్రాంతంలో జామాయిల్ తోట దగ్గర ఒక డీసీఎం వ్యాన్, రెండు ట్రాక్టర్‌లు ఉన్నాయని, అక్కడ కొంతమంది వ్యక్తులు పోలీసు వ్యాన్‌ను చూసి పారిపోతుండగా ... వారిని వెంబడించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా అట్టి వ్యక్తులు నిషేధిత మావోయిస్టు పార్టీకు చెందిన మిలీషియా, గ్రామ కమిటీ సభ్యులుగా పనిచేసినట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన వారిలో పొడియం సమ్మయ్య, గట్టుపల్లి రమేష్‌లు మావోయిస్టు పార్టీలో గ్రామకమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారని వీరిది ఛత్తీస్‌ఘడ్‌లోని జరుపల్లి గ్రామం కాగా, పూనెం రూపేష్, వెడమ శ్రీనులు వీరు మిలీషియా సభ్యులుగా పనిచేస్తున్నారని, వీరిది సీజీలోని నిమ్మలగూడెం గ్రామం. వారి వద్ద నుంచి టీఎస్28టీబీ 2755 అనే నెంబర్ గల భారత్‌బెంజ్ డీసీఎం వ్యాన్‌తో పాటు టీఎస్25ఈ7188 అనే మహేంద్ర ట్రాక్టర్, ట్రాలీతో పాటు నెంబర్‌లోని ఒక జాన్‌డీర్ ట్రాక్టర్, ట్రాలీని వాటితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను, రెండు కార్డిక్స్ బండళ్ళను, రెండు పడవలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కార్డిక్స్ వైర్ బండిల్‌ను మావోయిస్టు పార్టీకు చెందిన బెటాలియన్‌కు, సౌెౌత్ బస్తర్ డీవీసీ కమిటీకు తెలంగాణ స్టేట్ కమిటీగా తీసుకెళ్తున్నట్లు విచారణలో వెల్లడించారు. పట్టుబడిన వాటిని ఉపయోగించి పోలీసులను మట్టుపెట్టేందుకు ఐఈడీ బాంబుల తయారీకు ఉపయోగించేందుకు కుట్ర పన్నారని అన్నారు. గత కొన్ని నెలల్లో మావోయిస్టులు అమర్చిన పేలుడు పదార్థాలు పేలి ఎందరో అమాయక ఆదివాసీలు చనిపోయారని, వారి పశువులు కూడా మృత్యువాత పడ్డాయని అన్నారు. అజ్ఞాతంలో ఉండి మావోయిస్టులు సాధించేది ఏం లేదని, జనజీవన స్రవంతిలో కలిసిన వారికి గౌరవ ప్రదమైన తగిన పునరావాసం తెలంగాణ పోలీసులు, ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. మావోయిస్టు పార్టీకు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ సహకరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సీఐ రాజువర్మ, ఎస్సై నర్సి రెడ్డి, సీఆర్‌పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ 20వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరపండి

**-ఆజాద్**

**చర్ల, ప్రభాతవార్త :**



సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20 వరకు మావోయిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని డివిజన్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ గురువారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ఆవిర్భవించి సెప్టెంబర్ 21కు 20 సంవత్సరాలు నిండుతాయని, ఈ సందర్భంగా కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా డివిజన్ వ్యాప్తంగా వారోత్సవాలను మైదాన, పట్టణ అటవీ ప్రాంతాలలో ఉత్సాహంగా ధృడ సంకల్పంతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుని ప్రజలపై ప్రజల పక్షాన పోరాడుతున్న మావోయిస్టు పార్టీపై దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ ధ్వంద వైఖరికి వ్యతిరేకంగా పోరాడుదాం, గత ప్రభుత్వానికి చెప్పిన గుణపాఠమే కాంగ్రెస్ పార్టీకు చెప్పాల్సి ఉంది.. గత సెప్టెంబర్ 5న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాపై దాడికి పాల్పడిందని అన్నారు. ప్రజా పాలన పేరు చెప్పి ప్రజలను మోసం చేసిందని, రైతులకు రుణమాఫీ చేస్తామని, ఇప్పటికి పూర్తిగా చేయలేదని అన్నారు. ఆదివాసీ, ఆదివాసీయేతర ప్రజలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోగా ఉన్న భూములను కబ్జా చేసిందని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దోపిడికి అంతేలేదని అన్నారు. తెలంగాణలో ప్రజలకు పాత సీసాలో కొత్త సారాయి అన్న చందంగా ఉందని, తెలంగాణలో నక్సలైట్లు ఉంటే బాగుంటుందని అన్న రేవంత్‌రెడ్డి, అధికారం చేపట్టాక బీజేపీతో కలిసి కగార్ దాడిలో భాగంగా ప్రజాస్వామిక ఉద్యమాలపై ప్రజాహక్కులపై, ప్రజాసంఘాలపై పోరాడే మేధావులపై అనేక రకాల దాడులకు, అరెస్టులకు పాల్పడుతుందని అన్నారు. ప్రజాస్వామిక వాదులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థిణి, విద్యార్థులు, యువతి, యువకులు ఐక్యమత్యంగా పోరాడి తమ డిమాండ్‌లు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పోరాటాలకై మావోయిస్టు పార్టీ చేపడుతున్న ఉద్యమాలకు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండి మావోయిస్టు పార్టీ 20వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆజాద్ పేరిట వెలువడిన లేఖలో పేర్కొని ఉంది.

## ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి

**అధికారుల రివ్యూ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ**

**ఖమ్మం,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



జిల్లా వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ప్రోగ్రాం అధికారులకు రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ డా.డి.శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాలను చేరుకొనే విధంగా కొత్త ఆలోచన కలిగిన ప్రణాళికలను తయారు చేసి అమలు పరచాలని చెప్పారు. ప్రతిసోమవారం మండలంలో మీటింగ్ పెట్టి అక్కడ వైద్య ఆరోగ్యశాఖ సమస్యలు చర్చించి పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. ప్రోగ్రాం ఇండికేటర్‌లపై దృష్టిపెట్టి,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు పనితీరుని మెరుగుపరచాలని, ప్రజలు మన ఆరోగ్య కేంద్రాల సేవలను తెలుసుకొని చికిత్సలకు వచ్చే విధంగా సేవలు అందించాలని చెప్పారు. తదనంతరం మాతా శిశు సంక్షేమం, వ్యాది నిరోధ టీకాల కార్యక్రమం, ఆర్‌బిఎస్‌కె, జాతీయ కీటక జానిత వ్యాధులు, లెప్రసీ, హెచ్‌ఐవి అసంక్రమణ వ్యాదుల కార్యక్రమాలను రివ్యూ చేసి జిల్లాలో అన్ని కార్యక్రమాల అమలు చేసి ఆరోగ్య రంగంలో జిల్లాను ముందుంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య రంగంలో జిల్లాను ముందుంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికార డాక్టర్ వి.సుబ్బారావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారులు డాక్టర్ సైదులు, డాక్టర్ సీతారం, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ రామారావు, డిపిహెచ్‌ఎన్‌ఓ శేషపద్మ, డిఈఎంఓ జి.సాంబశివారెడ్డి, డిపివో దుర్గ పాల్గొన్నారు.